## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ۔


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక Weekly BADAR Qadian Telugu

సంపుటి 5 సంచిక 32

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**06 ఆగష్టు 2020, 15 జుల్ హజ్ 1441, హి.ఖ 06 జహూర్ 1399, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَاْكُلُوْٓا اَمْوَالَكُمْ بَيْنَكُمْ بِالْبَاطِلِ اِلَّآ اَنْ تَكُوْنَ تِجَارَةً عَنْ تَرَاضٍ مِّنْكُمْ ۣ وَلَا تَقْتُلُوْٓا اَنْفُسَكُمْ ۭ اِنَّ اللّٰهَ كَانَ بِكُمْ رَحِيْمًا ○ (النساء:30)

“ ఓ విశ్వాసులారా! ధర్మహీన పద్ధతులతో మీ ఆస్తులను పరస్పరము కాజేయకుడు. మీ పరస్పర అంగీకారముతో చేయు వ్యాపారమైనచో (మీకు అధికారము గలదు.) మిమ్ములను మీరు ఆర్థికముగా చంపుకొనకుడు. నిశ్చయముగా అల్లాహ్ మీ పట్ల కనికరము చూపును. (నిసా: 30)

**దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసున్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసుల్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?. నమ్మకము లేకుండానే మీరు మీ మనోవాంచల ఉద్రేకతల నుండి నిలువగలరా?, నమ్మకము లేకుండానే మీరు మనశ్శాంతిని పొందగలరా?, నమ్మకము లేకుండానే మీలో స్వచ్ఛమైన మార్పును మీరు సృష్టించుకోగలరా?, నమ్మకము లేకుండానే మీరు నిజమైన ఆనందమును పొందగలరా?........అందుకే నమ్మకము లేకుండానే మీరు అంధాకారమైన జీవితము నుండి బయటకు రాలేరని, అదే విధముగా పరిశుద్ధ ఆత్మ మీకు లభించదనే విషయమును జ్ఞప్తియందుంచుకొనుము. నమ్మకమును కల్గిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే దేవున్ని వీక్షించెదరు. అనుమానాలు, అపోహాలను వీడిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే పాపముల నుండి విముక్తి పొందెదరు. తదుపరి పాపముల నుండి మీరు విముక్తి పొందుటకై మీలో నమ్మకమనే సంపదను పొందిన మీరు కూడ అదృష్టవంతులు. పాపము, నమ్మకము రెండు ఏకము కాలేవు. అత్యంత విషముగల పామును చూస్తూనే అది ఉన్నటువంటి పుట్టలో మీరు చేయి పెట్టగలరా?, అగ్ని గోళంతో నిండిన రాళ్ళ వర్షం కురుస్తున్న చోట లేదా పిడుగులు పడుచున్న చోట లేదా రక్తంను చిందించూ సింహం వేటాడు ప్రదేశములో లేదా మానవ సంతానాన్ని నాశనం చేయు ప్లేగ్ వ్యాధి వంటి అంటువ్యాధులు ప్రభలు ప్రదేశములో నీవు నిలువగలవా?. ఒకవేళ నీకు ఆ పాముపై, పిడుగుపై, ప్లేగ్ వ్యాధిపై, సింహంపై ఉన్నట్లుగా దేవునిపై నమ్మకమే ఉన్నచో వాటికి భిన్నముగా నడుచుకుంటూ, దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శిస్తూ మీరు అతని శిక్షకు గురి కావడం అనేది జరుగదు. లేదా స్వచ్ఛత, అభిమానంలో మీరు అతనితో అనుబంధమును తెంచుకోలేరు.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురను విషయమును గుర్తుంచుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు. మీకు నమ్మకమే కలుగలేదు. ఎందుకనగా దాని రుగ్మతలను మీరు ఇంత వరకు రుచి చూడలేదు. అందుకు గల కారణం నేటికి మీరు పాపములను వీడలేదు, మీరు వేయవలసిన ముందడుగు ఇంత వరకు వేయలేదు, మీరు భయపడవలసిన విధముగా భయపడడం లేదు. కావున మీరే ఒకసారి ఆలోచించండి, ఒక పుట్టలో పాము ఉన్నదని తెలిసిన వ్యక్తి ఆ పుట్టలో ఏనాడైన తన చేయిని పెట్టగలడా?, తాను ఆరాగించే భోజనంలో విషం ఉన్నదని తెలిసిన వ్యక్తి ఏనాడైన ఆ భోజనంను భుజించగలడా?, ఒక గుహలో సింహము ఉన్నదని తెలసి కూడ ఒక వ్యక్తి అజాగ్రతగా, అవివేకిగా ఏ విధముగా ఆ గుహ వైపు అడుగులు వేయగలడు?. అలాంటప్పుడు మీ కన్నులు, మీ చెవులు, మీ చేతులు, మీ పాదములు ఎందుకని పాపములు చేయుచున్నవి. ఒకవేళ మీకు దేవునిపై, మంచి చెడులపై నమ్మకమే ఉన్నచో, నమ్మకముపై పాపము ఏనాడు ఆధిక్యతను సాధించదు. మిమ్ములను కాల్చి, బూడిదగా మార్చి, మీ స్వరూపానే నాశనం చేయు అగ్నిని చూస్తూనే స్వయముగా మిమ్ములను మీరే ఆ అగ్నికి ఎందుకు ఆహుతులను చేసుకొందురు?. నమ్మకపు గోడలు ఆకాశము నంటుకొని ఉన్నాయి. షైతాన్ వాటిని అదిరోహించలేదు. అందుకే పరుశుద్ధింపబడిన వారందరు నమ్మకముతోనే పరుశుద్ధింపబడినారు. నమ్మకము దు:ఖమును భరించూ శక్తినిచ్చును. అంతేగాకా ఒక చక్రవర్తిని కూడ పీఠము నుండి దించివేసి అతనికి సాధారణ జీవితమును నొసంగును. నమ్మకము ప్రతి కష్టమునకు సులువు మార్గమును చూపును. నమ్మకము దేవున్ని చూపును. ఇతర పాప వివోచన మార్గములన్నియు అసత్యమైనవి. సమ్మతం కాని ధాన ధర్మములన్నియు వ్యర్థమైనవి. ప్రతి పరిశుద్ధత నమ్మకమనే మార్గము ద్వారనే లభించును. పాపముల నుండి కాపాడునది, దేవున్ని ప్రసన్నతను చేయునది, దేవ దూతలతో స్వచ్ఛతలో, అనుబంధములో ముందడుగు వేయున్నట్లు చేయునది కేవలం నమ్మకము ఒక్కటే. నమ్మకమనే సాధనమును ప్రవేశపెట్టని ప్రతి ధర్మము అసత్యమైనదే. స్వచ్ఛమైన విధానాల ద్వారా దేవున్ని ప్రసన్నత చేయించలేని ప్రతి ధర్మము నిరాధారమైనది. పురాతన గాథలు కాకుండా మరేమియు లేని ప్రతి ధర్మము మృత ధర్మమే. గతంలో దేవుడు ఏ విధముగా యున్నాడో నేడు కూడ అలాగే యున్నాడు. అతని శక్తులు గతంలో ఏ విధముగా యుండెనో నేడు అదే విధముగా గలవు. గతంలో నిదర్శనాలు చూపినట్లుగా నేడు అతడు నిదర్శనాలను చూపగలడు. అలాంటప్పుడు మరి నీవెందుకు కేవలం గాథలతోనే సంతృప్తి చెందుచున్నావు.

# జుమా ప్రసంగము

గత ఖుత్బాల నుండి హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి ప్రస్తావన కొనసాగుతుంది. బదర్ యుద్ధములో విశ్వసనీయతను వ్యక్తపరచిన సంఘటన గత ఖుత్బాలో ప్రస్తావించబడెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తమ ప్రత్యేక విధానములో దీనిని వివరించారు. వారిట్లు తెలిపిరి. ప్రేమ ఉన్న చోట తన ప్రేమికునికి బాధ కలగాలని ఏ వ్యక్తి ఇష్టపడదు. తన ప్రియుడు యుద్ధములో పాల్గొనాలని ఏ వ్యక్తి కోరుకోడు. ప్రియుడు యుద్ధానికి దూరముగా ఉండాలి అనే ఆ వ్యక్తి సాధ్యమైనంత వరకు ప్రయత్నించును ఇది ప్రేమాభిమానాల ధర్మం.

మరోవైపు అనుచరులు కూడ తాము యుద్ధములో ఎందుకు పాల్గొనాలని ఆలోచించకుండా, కేవలం రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధములో పాల్గొనకుండా ఉన్నచో భాగుండునని, తామే యుద్ధాలలో పాల్గొనాలని అనుచరులు భావించే వారు. ప్రతి అభిమాని తన నాయకుని పట్ల ఉండే ప్రేమ వలన వారిలో కల్గునటు వంటి సహజమైన కోరిక ఇది.

హుజూర్ (స)! "బయటకు వెళ్లి యుద్ధము చేసినచో మేము సహకరించుటకు బాధ్యులము కాదు" అని నిస్సందేహంగా మేము మీతో ఒప్పందము చేసుకున్నాము. ఆ సమయములో పరిస్థితులు భిన్నముగా ఉండెను. కాని మీరు సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దైవ ప్రవక్త అని మాకు అర్థమైనది. కావున ఇప్పుడు అటువంటి అభిప్రాయానికి ఆస్కారము లేదు. హుజూర్ ఆదేశించినచో మేము మా గుర్రాలను సముద్రములో వేయుదుము. మూసా అనుచరుల వలె "నువ్వు నీ ప్రభువు వెళ్లి యుద్ధము చేయండి మేమిక్కడే కూర్చుంటాము" అని మేము అనము. నిశ్చయముగా మేము హుజూర్ కుడి, ఎడమ, ముందు వెనుక యుద్ధము చేయుదుము. శత్రువు మా శవాలను దాటకుండా మీ వద్దకు చేరలేడు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అసర్ నమాజ్ తర్వాత అనుచరుల ఒక పెద్ద జమాఅత్‌తో కలిసి మదీనా నుండి బయలు దేరినారు. ఔస్ తెగ, ఖజ్రజ్ తెగ నాయకులు సాద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి హుజూర్ (స) ఒంటే ముందర నెమ్మది నెమ్మదిగా పరుగెత్తుచున్నారు. మిగిలిన అనుచరులు హుజూర్ (స) కుడి, ఎడమ, వెనుక వైపుల నడవసాగారు. యుద్ధం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ నుండి మదీనాకు తిరిగి వచ్చారు. హుజూర్ (స) గుర్రమును దిగుతున్నప్పుడు సాద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజిల సహాయము తీసుకొని తమ గృహములో ప్రవేశించారు.

"మరియం మగ్దలేని మరియు ఆమేతోటి మహిళలు శత్రువులకు తెలియకుండా గోప్యముగా తెల్లవారు జామున మసీహ్ సమాధి వద్దకు చేరుకున్నందుకు వారి ధైర్య సాహసాలపై క్రైస్తవ ప్రపంచం హర్షంను వ్యక్తం చేస్తుంది. కాని నేను వారిని అడుగునదేమనగా, ఒక్కసారి మా ప్రియప్రవక్త గారి స్వచ్ఛత స్వభావులను, అంకిత మూర్తులను, ఆపై వారు ఎలాంటి పరిస్థితులలో ఆ మహానుభావునికి సహకరించారో, ఎలాంటి పరిస్థితులలో వారు ఏకేశ్వరత్వపు పతాకమును ఎగరవేశారో చూడండి. ఇంత గొప్ప అంకితభావనకు ఉదాహరణ చరిత్రలో మనకు ఏ సందర్భములోనైన కనిపిస్తుందా?.

యూదులకు చెందిన బనూ నజీర్ తెగవారు మోసపూరితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బండరాయి వేసి హతమార్చాలని కుట్ర పన్నారు. అల్లాహ్ తాలా దైవ వాణి ద్వారా ఆ కుట్రను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెల్పినాడు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొందరు అనుచరులతో కలిసి ఆ తెగ వైపుకు వెళ్ళుచున్నారు. దైవవాణి అందిన వెంటనే తిరిగి మదీనాకు చేరుకున్నారు.

హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ తీర్మాణం చేయు ప్రస్తావన గలదు. అందుకే ఇన్షా అల్లాహ్ రాబోవు జుమా ప్రసంగంలో ప్రస్తావించెదను. ఇప్పుడు సమయం లేదు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 03 జులై 2020,(03 వఫా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ـ

గత ఖుత్బాల నుండి హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి ప్రస్తావన కొనసాగుతుంది. బదర్ యుద్ధములో విశ్వసనీయతను వ్యక్తపరచిన సంఘటన గత ఖుత్బాలో ప్రస్తావించబడెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తమ ప్రత్యేక విధానములో దీనిని వివరించారు. వారిట్లు తెలిపిరి. ప్రేమ ఉన్న చోట తన ప్రేమికునికి బాధ కలగాలని ఏ వ్యక్తి ఇష్టపడదు. తన ప్రియుడు యుద్ధములో పాల్గొనాలని ఏ వ్యక్తి కోరుకోడు. ప్రియుడు యుద్ధానికి దూరముగా ఉండాలి అనే ఆ వ్యక్తి సాధ్యమైనంత వరకు ప్రయత్నించును ఇది ప్రేమాభిమానాల ధర్మం. ఈ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ యుద్ధములో పాల్గొనకూడదని అనుచరులు కోరుకునేవారు. మరోవైపు అనుచరులు కూడ తాము యుద్ధములో ఎందుకు పాల్గొనాలని ఆలోచించకుండా, కేవలం రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధములో పాల్గొనకుండా ఉన్నచో భాగుండునని, తామే యుద్ధాలలో పాల్గొనాలని అనుచరులు భావించే వారు. ప్రతి అభిమాని తన నాయకుని పట్ల ఉండే ప్రేమ వలన వారిలో కల్గునటు వంటి సహజమైన కోరిక ఇది. మరల మనకు కనిపించు దృశ్యమేమనగా, బదర్ సమీపమునకు చేరుకున్నప్పుడు " మనం వ్యాపార బృందముతో కాకుండా సైన్యముతో పోరాడవలసి ఉంటుంది'' అనే విషయాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు స్పష్టంగా తెలియజేశారనుటకు చరిత్రలో మనకు సాక్ష్యములు లభిస్తున్నాయి. అనంతరం హుజూర్ (స) అనుచరులతో సలహాలు తీసుకొన్నారు. నాకు సలహాలు ఇవ్వండి అని హుజూర్ (స) కోరగా, ప్రముఖ అనుచరులు హుజూర్ (స) గారి కోరికను విన్నవెంటనే ఒక్కొక్కరుగా నిలబడి ఎంతో ఉత్సాహభరిత ఉపన్యాసములు చేశారు. మేము అన్ని రకాల సేవలకు సిద్ధముగా ఉన్నామని వారు విన్నవించుకొన్నారు. ఒకరు నిలబడి ఉపన్యాసము చేసి కూర్చొన్న తర్వాత మరొకరు నిలబడి సలహా ఇచ్చి కూర్చొనే

వారు. ప్రతి ఒక్కరు నిలబడి అల్లాహ్ మమ్ములను ఆదేశించిన విధముగా మేము సేవలందిస్తాము, మేము తప్పక యుద్ధము చేస్తాము అని సంఘీ భావమును తెలిపారు. అయినా కూడ సలహా ఇచ్చు వ్యక్తి సలహా ఇచ్చి కూర్చున్న తరువాత నాకు సలహాలివ్వండి అని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కోరేవారు. బహుశా అప్పటి వరకు ఉపన్యాసములు చేసిన వారు లేదా సలహాలిచ్చిన వారందరు వలసదారులలోని వారగుటయే దీనికి కారణమై ఉండవచ్చును. నాకు సలహా ఇవ్వండి అని హుజూర్ (స) పదే పదే కోరినప్పుడు ఔస్ తెగ నాయకుడైన సాద్ బిన్ ముఆజ్ రజి హుజూర్ (స) మనోభావమును అర్థము చేసుకొని అన్సార్ తరపున నిలబడి ఇట్లు విన్నవించుకొనిరి. ఓ దైవ ప్రవక్త! మీకు సలహాలు ఇవ్వబడుతున్నాయి. అయినకూడ మీరు నాకు సలహాలు ఇవ్వండని కోరుతున్నారు. బహుశా మీరు అన్సార్‌ల అభిప్రాయమును కొరుతున్నారని అర్థమవుతుంది. కావున మా అభిప్రాయమేమనగా, ఒకవేళ మేము యుద్ధమును బలపర్చినచో వీరు మా జాతి వారితో, మా సోదరులతో పోరాడుటకు, యుద్ధము చేయుటకు ఉత్సాహ పడుతున్నారని వలసదారులు ఎక్కడ భావిస్తారో అనే ఆలోచనలతో ఇప్పటి వరకు మేము మౌనంను పాటించాము. ఓ రసూలుల్లాహ్! బహుశా మీరు బైఅతె అఖ్బ సందర్భమున జరిగిన ఒప్పందము అనగా "ఎవరైనా మదీనాపై దాడి చేసినచో మేము భద్రత కల్పిస్తాము కాని, మదీనా బయట యుద్ధము జరిగినచో అందుకు మేము బాధ్యులము కాము" ను గురించి ఆలోచిస్తున్నారు కావచ్చును. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిచ్చారు. సాద్ బిన్ ముఆజ్ రజి మరల ఇట్లు విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మేము మిమ్ములను మదీనాకు ఆహ్వానించినప్పుడు మీ గొప్ప స్థాయి, ఘనత మాకు తెలియలేదు. కాని ఇప్పుడు మేము మా స్వంత కన్నులతో మీ వాస్తవికతను చూశాము. ఆ ఒప్పందమునకు ఇప్పుడు మా దృష్టిలో ఎలాంటి ప్రాధాన్యత లేదు. అనగా బైఅతె అఖ్బ సందర్భమున జరిగినది ప్రాపంచిక పరంగా ఒక సామాన్య ఒప్పందము మాత్రమే. తరువాత మేము మిమ్ములను చూచిన తరువాతయే మాకు మీ వాస్తవికత తెలిసినది. కావున ఆ ఒప్పందమునకు ఎలాంటి ప్రాముఖ్యత లేదు. కనుక మీరెక్కడికి వెళ్ళినను మేము మీతో ఉంటాము. అల్లాహ్ ప్రమాణము! సముద్రములో దూకమని మీరు మమ్ములను ఆదేశించినను మేము దూకుతాము. మాలో ఒక్కరు కూడ వెనుకడు వేయరు. ఓ రసూలుల్లాహ్! మేము మీ ముందు కూడ యుద్ధము చేస్తాము, మీ వెనుక కూడ యుద్ధము చేస్తాము, మీ కుడి వైపున కూడ యుద్ధము చేస్తాము, మీ ఎడమ వైపున కూడ యుద్ధము చేస్తాము. మా శవాలను దాటనిదే శత్రువు మీ వద్దకు చేరుకోలేదు అని విన్నవించారు.

రాద్ అధ్యాయములోని 12వ సూక్తి ఈ విధంగా ప్రారంభ మగుతుంది.

لَهٗ مُعَقِّبٰتٌ مِّنۢ بَيۡنِ يَدَيۡهِ وَمِنۡ خَلۡفِهٖ

అనగా అతని వైపు నుండి వచ్చు ఇతని (ప్రవక్త)కి వెనుక కూడ, ముందు కూడ (దేవదూతల) ఒక పక్షము అతనిని (రక్షించుటకు) నియమింప బడినది.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఈ సూక్తిని వివరిస్తు ఇట్లనిరి: " వెనుక ముందు మేము రక్షకభటులను నియమించాము" అనే అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ జీవితమంతయు అట్టి రక్షణకు సాక్ష్యముగా నున్నది. మహా గొప్ప నగరమైన మక్కాలో వారిని దేవదూతలే రక్షించేవారు. లేనిచో ఇంతటి ప్రాణ శత్రువుల మధ్య ఉన్నప్పటికి వారు ప్రాణాలను ఎలా కాపాడుకోగలిగారు. కాని మదీనాకు చేరుకున్న తర్వాత వారికి రెండు రకాల రక్షణ లభించినది. ఒకటి ఆకాశ దేవదూతలది, రెండవది భూ దేవదూతలది అనగా అనుచరుల రక్షణ. బదర్ యుద్ధము ఈ బాహ్యాంతర రక్షణకు ఒక చక్కటి ఉదాహరణ. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా చేరుకున్నప్పుడు మదీనా వాసులతో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఒప్పందము అనగా "మీరు మదీనా సరిహద్దులు దాటి బయట యుద్ధమునకు వెళ్లినచో మదీనా వాసులు ఇందుకు బాధ్యులు కారు'' ను కుదుర్చుకున్నారు. బదర్ యుద్ధ సందర్భమున హుజూర్ (స) అన్సార్ మరియు ముహాజిర్లతో సలహాలు సేకరించారు. ముహాజిర్లు ఒక్కొక్కరుగా నిలబడి యుద్ధము చేయుటకు ముందుకు వెళ్లాలని పట్టుబట్టేవారు. కాని హుజూర్ (స) వారి మాటలు విని ప్రజలారా! నాకు సలహాలివ్వండి అని అనేవారు. "హుజూర్ (స)! మా అభిప్రాయము అడుగుచున్నారా?." అని ఒక అన్సార్ అనుచరుడు సాద్ బిన్ మఆజ్ రజి విన్నవించుకోగా, ''అవును'' అని హుజూర్ సమాధానమిచ్చారు. హుజూర్ (స)! "బయటకు వెళ్లి యుద్ధము చేసినచో మేము సహకరించుటకు బాధ్యులము కాదు" అని నిస్సందేహంగా మేము మీతో ఒప్పందము చేసుకున్నాము. ఆ సమయములో పరిస్థితులు భిన్నముగా ఉండెను. కాని మీరు సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దైవ ప్రవక్త అని మాకు అర్థమైనది. కావున ఇప్పుడు అటువంటి అభిప్రాయానికి ఆస్కారము లేదు. హుజూర్ ఆదేశించినచో మేము మా గుర్రాలను సముద్రములో వేయుదుము. మూసా అనుచరుల వలె "నువ్వు నీ ప్రభువు వెళ్లి యుద్ధము చేయండి మేమిక్కడే కూర్చుంటాము" అని మేము అనము. నిశ్చయముగా మేము హుజూర్ కుడి, ఎడమ, ముందు వెనుక యుద్ధము చేయుదుము. శత్రువు మా శవాలను దాటకుండా మీ వద్దకు చేరలేడు. మరల ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. ఈ వినమ్రులు కూడ ఆ రక్షకభటులలోని వారే. అనగా అల్లాహ్ తఆలా రక్షణ కల్పించుటకు నియమించబడిన రక్షకభటులలో వీరు కూడ ఉన్నారు. ఒక అనుచరుడు ఇట్లు తెలిపినాడు. నేను హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి 13 యుద్ధములలో పాల్గొన్నాను. కాని ఈ యుద్ధాలలో పాల్గొనే బదులు సాద్ బిన్ ముఆజ్ నోట వెలువడిన ఆ మాటలు నేను చెప్పివుంటే ఎంత బాగుండునో....అనే కోరిక నా మనస్సును పదే పదే కలిచివేస్తుంది. (తఫ్సీరే కబీర్, సంపుటి 3, పుట 392)అనగా ఎంతో గొప్ప విశ్వసనీయతను తెలుపు వాక్యములు అవి.

బదర్ యుద్ధ సందర్భమున వెలువడిన హ్రజత్ సాద్ బిన్ ముఆజ్ రజి వినమ్రతను వివరిస్తూ సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాశారు:

ఇస్లామీయ సైన్యము విడిది చేసిన ప్రాంతము యుద్ధ రీత్యా అంత మంచిగా లేకుండెను. కావున హుబాబ్ బిన్ మున్జిర్ రజి హుజూర్ (స)తో "మీరు ఈ ప్రాంతమును దైవవాణి వలన ఎన్నుకున్నారా? లేక సైన్య ప్రణాళికలో భాగంగా ఎన్నుకున్నారా? అని అడిగి తెలిసుకొనగా, అందుకు





"ఇందులో ఎలాంటి దైవ ఆదేశము లేదు. కావున నువ్వు ఏదైనా సలహా ఇవ్వదలచినచో ఇవ్వవచ్చును?" అని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చారు. అప్పుడు హుబాబ్ "యుద్ధము కొరకు ఈ ప్రాంతము అనుగుణముగా లేదు. ముందుకు వెళ్లి ఖురైష్‌లకు దగ్గరగా ఉన్న నీటి కుంటను ఆక్రమించుకొనుట ఉత్తమము. నాకు ఆ కుంట గురించి తెలుసు. దాని నీళ్లు చాలా మంచివి. ఆ కుంటలో నీళ్లు కూడ చాలా ఉంటాయి" అని సలహా ఇచ్చారు. ఆ సలహాను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడిరి. అప్పటి వరకు ఖురైషీలు పర్వతమునకు రెండవ వైపు విడిది చేశారు. ఫలితముగా కుంట ఖాళీగా ఉన్నది. కావున ముస్లిములు ముందుకు వెళ్లి ఆ కుంటను స్వాధీనం చేసుకొన్నారు. పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా తెలిసిన విషయమేమనగా అప్పుడు ఆ కుంటలో నీళ్లు ఎక్కువగా లేకుండెను. ముస్లిములకు నీటి కొరత ఏర్పడుతుండెను. మరో విషయమేమనగా ముస్లిములు వున్న ప్రాంతము అంత ఉపయోగకరంగా లేకుండెను. ఎందుకంటే ఇసుక వలన కాళ్లు నిలకడగా వుండేవికావు.

ప్రాంతమును నిర్ణయించుకున్న తర్వాత ఔస్ నాయకులైన సాద్ బిన్ ముఆజ్ రజిసలహా మేరకు అనుచరులు మైదానములో ఒక వైపు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఒక గుడారము ఏర్పాటు చేశారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెను సాద్ రజి ఆ గుడారము వద్ద కట్టివేసి ఇట్లు విన్నవించుకొన్నారు. ఓ రసూలుల్లాహ్! మీరు ఈ గుడారములో వుండండి. మేము అల్లాహ్ నామముతో శత్రువులతో యుద్ధము చేస్తాము. అల్లాహ్ తఆలా మా ఆశయము మేరకు మాకు విజయము ప్రసాదించినచో మంచిది. లేనిచో దైవం అలా చేయకుండుగాకా! సమస్య తారు మారై మేము ఓడిపోయినచో మీరు ఈ ఒంటేపై ఎక్కి మదీనా చేరుకోండి. ఆ గుడారము ప్రక్కనే ఒక మంచి వాహనము అనగా ఒంటెను కట్టి వేసిరి. మరల వారిట్లనిరి. మీరు మదీనా చేరుకోండి. ప్రేమ, అభిమానము, విధేయతలో మమ్ము తగ్గని మా సోదరులు అక్కడ వున్నారు. యుద్ధము సంభవించుననే ఆలోచన వారికి కల్గనందున వారు మాతో కలిసికట్టుగా పాల్గొనలేక పోయారు. లేనిచో వారెన్నడు వెనుక వుండేవారు కాదు. కాని వారికి ఈ విషయము తెలిసినప్పుడు మీ రక్షణ కొరకు వారు తమ ప్రాణాలు కూడ అర్పించుటకు వెనుకడుగు వేయరు. ఇది సాద్ రజి ఉత్సాహభరిత విధేయత మాత్రమే. వాస్తవానికి దైవ ప్రవక్త రణరంగము నుండి పారిపోవునా?. వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధములలో అందరికంటే ముందుండే వారు. మనము హునైన్ యుద్ధమును చూచినచో 12 వేల సైన్యము వెనుకడుగు వేసినను, దైవ ఏకత్వమునకు కేంద్రమైన హుజూర్ (స) మాత్రం వెనుకడుగు వేయలేదు. సాద్ చెప్పిన విధముగా గుడారము సిద్ధము చేయబడెను. సాద్‌తో పాటు మరికొందరు ఆ గుడారము చుట్టు కాపలాకు నిలబడిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ ఆ గుడారములోనే రాత్రి గడిపిరి. రాత్రంతా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇదే గుడారములో దుఃఖభరిత దుఆలు చేశారు. సైన్యములో వారొక్కరు మాత్రమే రాత్రంతా జాగారము చేశారు, మిగతా వారందరు వంతుల వారీగా నిద్రపోయారని చరిత్ర ద్వారా తెలుస్తుంది. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు. పుట 356-357).

ఉహద్ యుద్ధములో శుక్రవారము రాత్రి హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ ఉసైద్ బిన్ హుజైర్‌రజి, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి ఆయుధములు ధరించి మస్జిద్ నబ్వీలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తలుపుల దగ్గర కాపలా కాస్తుండిరి. ఉహద్ యుద్ధము సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రము నెక్కి, విల్లు బాణాలను భుజముపై పెట్టుకొని, బర్ఛీ చేతితో పట్టుకొని మదీనా నుండి బయలు దేరినారు. రక్షక కవచం ధరించిన ఇద్దరు సాద్లు అనగా సాద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి హుజూర్ (స) ముందు పరుగెడుతుండిరి. ఉహద్ యుద్ధమును ప్రస్తావిస్తు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అసర్ నమాజ్ తర్వాత అనుచరుల ఒక పెద్ద జమాఅత్‌తో కలిసి మదీనా నుండి బయలు దేరినారు. ఔస్ తెగ, ఖజ్రజ్ తెగ నాయకులు సాద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి హుజూర్ (స) ఒంటే ముందర నెమ్మది నెమ్మదిగా పరుగెత్తుచున్నారు. మిగిలిన అనుచరులు హుజూర్ (స) కుడి, ఎడమ, వెనుక వైపుల నడవసాగారు. యుద్ధం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ నుండి మదీనాకు తిరిగి వచ్చారు. హుజూర్ (స) గుర్రమును దిగుతున్నప్పుడు సాద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజిల సహాయము తీసుకొని తమ గృహములో ప్రవేశించారు. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి తల్లికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి ప్రేమను తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి:

ఉహద్ యుద్ధము నుండి తిరిగి వస్తుండగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రము ముకుతాడును హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి పట్టుకొని ఎంతో గర్వముగా నడుస్తున్నారు. యుద్ధములో వారి సోదరుడు కూడ అమరుడయ్యెను. మదీనాకు సమీపమున చేరుకున్నప్పుడు హజ్రత్ సాద్ తన తల్లిని ఎదురుగా రావడంను చూశారు. అనంతరం ఓ రసూలుల్లాహ్! నా తల్లి వస్తుంది అన్నారు. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి తల్లి వయసు అప్పటికి సుమారు 80, 82 సంవత్సరములుండెను. కను చూపు కూడ మందగించెను. ఎండ, నీడ చాలా కష్టంగా కనిపించేది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అమరులైనారనే వార్త మదీనాలో వ్యాపించినది. ఈ వార్త విని ఆ వృద్ధురాలు కూడ పడుతూ లేస్తూ మదీనా నుండి బయలు దేరింది. ఓ రసూలుల్లాహ్! నా తల్లి వస్తుందని హజ్రత్ సాద్ రజి విన్నవించుకోగా, నా వాహనమును నిలుపమని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. అనగా నీ తల్లి వస్తుంది. ఆమె దగ్గర నా వాహనమును ఆపమని అన్నారు. హుజూర్ (స) ఆ వృద్ధురాలి దగ్గరకు చేరుకున్న కూడ ఆ వృద్ధురాలు తమ కుమారుల గురించి ఏ విషయము అడగకుండా కేవలం రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గురించి మాత్రమే అడిగింది. అందుకు నీ ముందరే ఉన్నారని హజ్రత్ సాద్ రజి సమాధానమిచ్చారు. ఆ వృద్ధురాలు తల పైకి ఎత్తి తన బలహీన చూపులతో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును చూస్తుండి పోయెను. అప్పుడు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం "అమ్మా! నీ యువకుమారుడు అమరుడై నందుకు నాకు బాధగా వుంది." అని అన్నారు. వృద్ధాప్యములో ఇటువంటి వార్త ఎవరైనా

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

విన్నప్పుడు వారికి మతి పోతుంది. కాని ఈ వృద్ధురాలు " ఓ రసూలుల్లాహ్! మీరు ఏమంటున్నారు. నాకు మీ గురించే మాత్రమే చింతన కలుగుతున్నది." అని ఎంతో ప్రేమపూర్వక సమాధానమిచ్చినది.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఈ సంఘటనను ఇట్లు తెలిపిరి. అనంతరం అహ్మదీయ మహిళలు ప్రచారములో ముందడుగు వేయాలని వారు రజి మహిళలను ఉద్దేశిస్తూ ఇట్లన్నారు. ఈ మహిళలే ఇస్లాం వ్యాప్తి, ప్రచారములో పురుషులకు సమానంగా పాల్గొనేవారు. ఈ స్త్రీల త్యాగముల వల్లనే ఇస్లాం ప్రపంచము గర్వపడేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన స్త్రీలు అయిన మీరు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నమ్మినామని ప్రకటిస్తున్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం. మరో రకంగా చెప్పాలంటే మీరు అనుచరురాల్లకు ప్రత్యామ్నాయం. కాని అనుచరురాల్లలో వున్నటువంటి స్ఫూర్తి మీలో ఉందా? మీరే చెప్పండి. అనుచరురాల్లలో ఉన్నటువంటి కాంతి మీలో వున్నదా? అనుచరురాల్ల సంతానము పుణ్యవంతులైనట్లు మీ సంతానము గలదా?. మీరు గమనించినచో అనుచరురాల్లకంటే మీరు చాలా వెనుకబడి వున్నారు. అనుచరురాల్లు చేసినటువంటి త్యాగములకు ఉదాహరణలు నేటికి ప్రపంచములో ఎక్కడ కనిపించవు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా త్యాగాలు చేశారు. అల్లాహ్ తఆలాకు ఎంతగానో నచ్చినందుకే అల్లాహ్ తఆలా వారికి చాలా తొందరగా సఫలము ప్రసాదించెను. ఇతర జాతులు శతాబ్దాలలో చేయలేని పనులను అనుచరులు, అనుచరురాల్లు కొన్ని సంవత్సరములలోనే చేసి చూపారు. (ఫరీజాయే తబ్లీగ్ అవుర్ అహ్మదీ ఖవాతీన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 400-401).

ఇక్కడ వారు (రజి) అహ్మదీ స్త్రీలను ఉద్దేశించి మాట్లాడుతున్నందున వారిని ప్రస్తావించిరి. లేనిచో అనేక చోట్ల ఉత్తరాధికారులు ఇదే విధముగా చెప్పుతూ వచ్చారు. నేను కూడ చాలా సార్లు చెప్పాను. మన పురుషులు కూడ అలాంటి ఉదాహరణలే చూపాలని, అప్పుడే మీరు చేస్తున్న ప్రకటనలు అనగా ప్రపంచములో ఇస్లాం సందేశము అందించాలి, ప్రపంచమును ఇస్లాం పతాక నీడన చేర్చవలెననే ప్రకటన ప్రకారము నడిచిన వారగుదురు. మన త్యాగములు, మన కర్మలు అనుచరులు చూపిన ఆదర్శము ప్రకారము ఉండ వలెను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హ్ ఇలా తెల్పుచున్నారు:

"మరియం మగ్దలేని మరియు ఆమెతోటి మహిళలు శత్రువులకు తెలియకుండా గోప్యముగా తెల్లవారు జామున మసీహ్ సమాధి వద్దకు చేరుకున్నందుకు వారి ధైర్య సాహసాలపై క్రైస్తవ ప్రపంచం హర్షంను వ్యక్తం చేస్తుంది. కాని నేను వారిని అడుగునదేమనగా, ఒక్కసారి మా ప్రియప్రవక్త గారి స్వచ్ఛత స్వభావులను, అంకిత మూర్తులను, ఆపై వారు ఎలాంటి పరిస్థితులలో ఆ మహానుభావునికి సహకరించారో, ఎలాంటి పరిస్థితులలో వారు ఏకేశ్వరత్వపు పతాకమును ఎగరవేశారో చూడండి. ఇంత గొప్ప అంకితభావనకు ఉదాహరణ చరిత్రలో మనకు ఏ సందర్భములోనైన కనిపిస్తుందా?. ఆ సందర్భము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులను సమాధి చేసి మదీనాకు చేరుకుంటున్న సందర్భము." మరల ఈ సంఘటనను మరొక సందర్భములో ఈ విధముగా తెలియ జేయడం జరిగింది. " అమరులను సమాధి చేసి మదీనాకు చేరుకుంటున్న తరుణంలో హజ్రత్ సఅద్ బిన్ మఅజ్ రజి తల్లి మరియు ఇతర మహిళలు, పిల్లలు హుజూర్ (స)ను స్వాగతించుటకు నగర సరిహద్దులకు చేరుకున్నారు. మదీనా నాయకులలో ఒకరైన సఅద్ బిన్ మఅజ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం గుర్రపు ముక్కుత్రాడును పట్టుకొని ఎంతో గర్వముగా ముందు ముందుగా పరుగెత్తు కుంటూ వస్తున్నారు. బహుశా వారు తమ ఈ ఆచరణ ద్వారా మేము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను క్షేమముగా వారి గృహానికి తీసుకవచ్చాము అని ప్రపంచానికి చాటిచెప్పు తున్నారు కావచ్చును. నగర సరిహద్దులకు చేరుకునే సరికి, హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి కు వారి వృద్ధ మరియు చూపు మందగించిన తల్లి వారికి ఎదురుగా రావడం కనిపించింది. ఉహద్ యుద్ధంలో ఆ వృద్ధురాలి ఒక కుమారుడైన అమ్రూ బిన్ ముఅజ్ రజి మృతి చెందాడు. ఆ మహిళను చూస్తూ సఅద్ బిన్ ముఆజ్ రజి ఓ రసూలుల్లాహ్! ఉమ్మి. అనగా ఓ దైవ ప్రవక్త! మా అమ్మా! అని విన్నవించుకొన్నారు. అందుకు హుజూర్ (స) దేవుని శుభములతో వచ్చును గాకా! అని దీవించారు. ఆ వృద్ధురాలు ముందుకు వచ్చి తన మందగించిన చూపుతోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన ముఖమును దర్శించుకొనుటకు అటు ఇటు చూసెను. చివరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖమును గుర్తుపట్టి ఆనందించసాగెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళపై " ఓ తల్లి! నీ కుమారుడు వీరమరణం పొందినందుకు నాకు బాధగా ఉన్నది" అని సానుభూతిని కురిపించెను. అందుకు ఆ పుణ్యాత్మురాలు "ఓ హుజూర్! మీరు క్షేమముగా ఉండడంను చూసిన తరువాత నేను అన్ని రకాల బాధలను దిగమింగుకున్నాను" అని సమాధానమిచ్చింది. "బాధను దిగమింగుకున్నాను " ఎంత గొప్ప వాక్యము. ఎంతటి ప్రేమపూర్వక భావాలను బహిర్గతపరుస్తుందో చూడండి. బాధ మానవున్ని బలహీనుడిని చేస్తుంది. కాని, వృద్ధాప్యంలో తోడుగా నిలువవలసిన ఆధారమునే కోల్పోయిన కూడ ఆ మహిళ " ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో ఉండగా నా కుమారుడి బాధ నన్ను ఎలా కుంగదీస్తుంది?. నేనే ఆ బాధను దిగమింగు కుంటాను అని, పైగా నా కుమారుడి మరణం నా మరణానికి కారణం కాలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు అతడు ప్రాణాలు విడిచాడు అనే ఆలోచన తన మనోధైర్యానికి దొహద పడుతుంది" అని ఎంతటి ధైర్యవంతమైన సమాధానమిచ్చినదో చూడండి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్సార్‌లను పొగడుతూ, వారి కొరకు దుఆలు చేస్తూ ఇలా అన్నారు: ఓ అన్సార్‌లారా! నా ప్రాణాలు మీకు అంకితం. మీరు ఎంతో పుణ్యాన్ని మూటగట్టుకున్నారు." (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 256-257)

కఅబ్ బిన్ అష్రఫ్ పాల్పడిన నీచమైన పనులకు, ఇస్లాంకు వ్యతిరేకముగా శత్రుత్వమును, ఈర్ష్యను వ్యాపింప జేసినందుకు, చివరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనే హతమార్చాలని తెరలేపిన కుట్రలకు శిక్షగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి మరణ

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మన్సూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాక్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

శిక్ష విధించగా, ఆ శిక్షను అమలు పర్చుటలో అన్సార్‌లకు నాయకుడిగా మరియు తమ జాతికి నాయకుడిగా కొనసాగుతున్నటు వంటి హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ఇచ్చిన సలహాను కూడ స్వీకరించడం జరిగింది. ఈ వివరణ అనగా శిక్షను ఏ విధముగా అమలు పర్చాలి, కఅబ్ బిన్ అష్రఫ్‌ను ఏవిధముగా హతమార్చాలి అనే విషయంను గూర్చి కొంత కాలం క్రితం ఇద్దరు అనుచరుల ప్రస్తావనలో వివరణాత్మకముగా తెలియజేయడం జరిగింది. (జుమా ప్రసంగం డిసంబర్ 7, 2018, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ డిసంబర్ 28, 2018 మరియు ఫిబ్రవరి 7, 2020 ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 28 ఫిబ్రవరి 2020) అందులో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజికు సంబంధించిన ఆంశంను ఇక్కడ కూడ కొద్దిగా ప్రస్తావించెదను. నేను ప్రస్తావించుచున్నట్టి ఈ ఆంశంను నేను స్వయముగా కొద్దిగా సేకరించాను. మరి కొంత భాగమును సీరత్ ఖాతమున్నబీయ్యాన్‌లో నుండి సేకరించాను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్న తరువాత మదీనాకు చెందిన యూదులతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరస్పర సోదరభావంతో మెలగాలని, శాంతి సామరస్యలతో జీవనం కొనసాగించాలని, ఐక్యమత్యంతో శత్రువులను ఎదురించాలని ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో యూదులతో పాటు కఅబ్ బిన్ అష్రఫ్ కూడ ఆ సమావేశంలో పాల్గొన్నాడు. కాని అంతర్గతముగ చూసినచో కఅబ్ మనస్సులో శత్రుత్వం, ఈర్ష్యలతో కూడిన మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. ఫలితముగా అతడు దొంగ నడవడికలు, రహస్య కార్యకలాపాలతో ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుని పట్ల వ్యతిరేకతను ప్రదర్శించడం ప్రారంభించాడు. ఈక్రమంలోనే ఈ విధముగా లిఖించ బడింది. కఅబ్ ప్రతి సంవత్సరం యూద పండిత పామరులకు చాలా బహుమతులను ఇచ్చేవాడు. అతడు ఒకరోజు ఆ పండిత పామరులను యూద గ్రంథాల ఆధారముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి వారు సత్యంతులా? కాదా? అనే విషయంలో మీ అభిప్రాయ మేమిటి? అని ప్రశ్నించెను. అందుకు వారు "బాహ్యా నిదర్శనాలను చూసినచో మన బోధనలలో ఉన్నటు వంటి మరియు మనతో వాగ్దానం చేసినటు వంటి వారు వీరే" అని సమాధానమిచ్చారు. కఅబ్ ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల తీవ్ర వ్యతిరేకతను కల్గి ఉన్నందున ఈ సమాధానం వినగానే కోపోద్రిక్తుడై వారిని చవటలు, దద్దమ్మలు అని దూషించి అక్కడి నుండి వారిని పంపివేసెను. పైగా వారికి ఇవ్వవలసిన బహుమతులను, కానుకలను కూడ ఇవ్వలేదు. అలా ఆ పండిత పామరుల కానుకలు, పించనులు మొ॥నవాటిని నిలిపివేసిన కొన్ని రోజులకు వారు మరల కఅబ్ బిన్ అష్రఫ్ వద్దకు వెళ్ళి మేము మరల క్షుణ్ణముగా పరిశీలించాము, నిజానికి మనతో చేయబడిన వాగ్దానం ప్రకారం అవతరించవలసిన ప్రవక్త ఈ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాదు అని విన్నవించుకొన్నారు. నేటి కాలంలో కూడ మౌల్వీలు డబ్బులను వదులుకోవడానికి సిద్ధముగా లేరు. వారి పరిస్థితి కూడ ఆ రోజులలో అలాగే ఉంది. మొత్తానికి ఆ సమాధానం విన్న తరువాత కఅబ్ ఆనందించి వారికి మరల పించనులను, కానుకలను జారి చేశాడు. వారికి ఇచ్చాడు.

యూద పండితులను తనకు అనుగుణముగా మార్చుకోవడం నిజానికి ఇది ఒక సాధారణ విషయం. కాని అత్యంత భయంకరమైన విషయమేమనగా, బదర్ యుద్ధం తరువాత అతడు చాలా విపత్కర పరిస్థితులను, అలజడులను సృష్టించు వ్యవహారమును ఎంచుకున్నాడు. వాటి ఫలితముగా ముసల్మానులకు చాలా క్లిష్టమైన పరిస్థితులు ఎదుర వుచుండెను. బదర్ యుద్ధంలో ముసల్మానులకు అసాధారణమైన విజయం లభించింది. ఫలితముగా ఖురైష్‌కు చెందిన అనేక మంది నాయకులు మరణించారు. అప్పుడు కఅబ్ ఈ నూతన ధర్మము అంత త్వరగా అంతమొందదని భావించెను. అతడు ముందుగా ఈ ధర్మము కొన్ని రోజులలోనే అంతమొందును, ఈ ధర్మము ఎక్కువగా వ్యాపించదు అని భావించెను. కాని పరిస్థితులు తారుమారు కావడంతో బదర్ యుద్ధం తరువాత ఇస్లాంను అంతమొందించుటకు, కనుమరుగు చేయుటకు అన్ని రకాల ఎత్తుగడలను, పన్నాగాలను రచించుటకు ఎన్నో ప్రయత్నాలు చేశాడు. ఎలాగైన తాను ఇస్లాంను నాశనం చేయాలనే పట్టుదలను కల్పించుకున్నాడు. నేను ముందుగా తెల్పినట్లుగా బదర్ యుద్ధంలో ముసల్మానులకు విజయం లభించడంతో అతనిలో ఆవేశం, కోపం హద్దులు మీరాయి. తనలో ఉన్న కోపంతో ఇస్లాంను ఎట్టి పరిస్థితులలోనైన నాశనం చేయాలని భావించు కున్నందున అతడు మక్కాకు ప్రయాణించుటకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. ఆ తరువాత మక్కాకు చేరుకొని తన మాటకారి తనంతో, కవితలతో ఖురైష్‌లలో చల్లారుతున్న మంటలకు ఆజ్యం పోశాడు. ఆపై మంటను రాజేశాడు. ముసల్మానుల రక్తం కళ్ళ చూడాలనే కోరికను వారి మనస్సులో నింపాడు. మీరు ఓటమి పాలైనారు, మీ నాయకులు హతులైనారు, ఇంత జరిగిన కూడ మీరు మౌనంగా కూర్చున్నారా?. పోరాడండి, ప్రతీకారం తీర్చుకోండి అని రెచ్చగొట్టాడు. అంతేగాకుండా తన ఉపన్యాసాలతో, పద్యాలతో వారిలో శత్రుత్వాన్ని పెంచి, వారిలో మంటలు ఉసిగొల్పి, వారిని ప్రతీకారం తీర్చుకొనుటకు సిద్ధం చేశాడు. కఅబ్ రెచ్చగొట్టడం వలన వారిలో అదుపు చేసుకోలేని ప్రతీకారపు జ్వాల ఉప్పొంగినప్పుడు వారిని అతడు ఖానా కాబా ప్రాంగణంలోకి తీసుకెళ్ళి కాబా దుప్పటిని వారి చేతిలో పెట్టి ఇస్లాంను మరియు ఇస్లాం స్థాపకుడిని ఈ ప్రపంచంలో నామ రూపాలు లేకుండా చేయునంత వరకు మేము విశ్రాంతి తీసుకోము అని ప్రతిజ్ఞలు చేయించాడు. అలా మక్కాలో అతడు ఈ అగ్ని జ్వాలను రాజేసి మౌనంగా కూర్చోలేదు. అతడు అరబ్‌కు చెందిన ఇతర జాతుల వైపు ప్రయాణాలు చేసి ఒక్కొక్క జాతి, ఒక్కొక్క తెగవారి వద్దకు వెళ్ళి వారందరిని ముసల్మానులకు వ్యతిరేకముగా రెచ్చగొట్టడం ప్రారంభించాడు. ఆ తరువాత మదీనా చేరుకొని అక్కడ కూడ ఇస్లాంకు వ్యతిరేకముగా కార్యకలాపాలను వేగవంతం చేశాడు. ముస్లిమేతరులను ముసల్మానులకు వ్యతిరేకముగా రెచ్చగొట్టు విధముగా పద్యాలు పాడ సాగెను. యూదులలో ముసల్మాను మహిళలను గూర్చి చెడుగా కథనాలు వినిపించసాగెను. అయినా కూడ అతని శత్రుత్వపు అగ్ని జ్వాల అంతటితో ఆగకుండా ఏకముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయించుటకే పన్నాగాలను, ప్రయత్నాలను కొనసాగించాడు. ఆ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక విందు సాకుతో తన ఇంటికి ఆహ్వానించి, కొందరు యూద నవయువకులతో హుజూర్ (స)ను హత్య చేయుటకు కుట్ర పన్నాడు. దేవుని దయ వలన సమయం


**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

కంటే ముందే ఆ కుట్ర బయటపడింది. అల్లాహ్ తాలా హుజూర్ (స) కు అతని కుట్రను గూర్చి తెలియజేశాడు. అలా అతడు తన కుట్రలో విజయం సాధించలేక పోయాడు. అతని పరిస్థితి ఇంతగా దిగజారినప్పుడు, ఆపై కఅబ్‌పై వాగ్దాన భంగం, చేసుకున్న ఒప్పందాన్ని తిరస్కరిస్తూ ద్రోహానికి పాల్పడడం, ఏర్పాటు చేసుకున్న రాజ్యాధికారానికి భిన్నముగా నడుచుకోవడం, యుద్ధాన్ని ప్రోత్సహించడం, అల్లరులు సృష్టించడం, దుర్భాషలాడడం, హత్యా ప్రయత్నం చేయడం వంటి ఆరోపణలన్ని ఆధారాలతో పాటు నిరూపించబడ్డాయి. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత మదీనాలోని వివిధ తెగలు, జాతుల వారితో ఏర్పర్చుకున్న ఒప్పందం ప్రకారం మదీనా సార్వభౌమాధికారానికి నాయకుడు, రారాజుగా ఎన్నుకోబడిన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కఅబ్ బిన్ అష్రఫ్ తన దుష్కార్యముల వలన మరణశిక్షకు అర్హుడని తీర్పునిచ్చారు. ఆపై తమ అనుచరులలో కొందరికి అతనిని హతమార్చమని ఆదేశాలు కూడ జారి చేశారు. మదీనాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, వివేకపు దృష్ట్యా కఅబ్‌ను అందరి ముందు గాకుండా కొందరు అనుచరులు మాత్రమే సమయస్పూర్తితో అన్యులకు తెలియకుండా హత్య చేయమని ఆదేశించారు. ఆపై ఈ బాధ్యతను హుజూర్ (స) ఔస్ తెగకు చెందిన ఒక వినమ్రులైన అనుచరుడు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మాకు అప్పగిస్తూ, ఈ వ్యవహారమును చక్కబెట్టుటకు తీసుకోవలసిన సలహాల కొరకు ఔస్ తెగకు చెందిన ముఖ్య నాయకుడైన సఅద్ బిన్ ముఆజ్ రజిను సంప్రదించగలరని కూడ సూచించారు. అలా ముహమ్మద్ బిన్ ముసల్మా రజి, సఅద్ బిన్ ముఆజ్ రజి సలహాల మేరకు అబూ నఅల రజి మరియు మరో ఇద్దరు అనుచరులను వెంట బెట్టుకొని కఅబ్‌ను హతమార్చు వ్యవహారమును పూర్తిగావించారు. ఇందుకై వారు ఎంచుకున్న విధానంను గూర్చి నేను గతంలోనే ఇద్దరు అనుచరుల ప్రస్తావనలో వివరముగా పేర్కొనడం జరిగింది. (జుమా ప్రసంగం డిసంబర్ 7, 2018, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ డిసంబర్ 28, 2018, మరియు జుమా ప్రసంగం ఫిబ్రవరి 7, 2020, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 28 ఫిబ్రవరి 2020).

మొత్తానికి వారు ఎంచుకున్న విధానం మేరకు రాత్రి వేళలలో వారు అతనిని ఇంట్లో నుండి బయటికి తీసుకెళ్ళి హత మార్చడం జరిగింది. అతని మరణ వార్త నగరంలో వ్యాపించగానే నగరమంత ఉదయానికి భయభ్రాంతులకు గురైంది. యూదులు చాలా ఉద్రేకానికి గురైనారు. మరుసటి రోజు ఉదయానికి ఒక యూదుల బృందం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని తమ నాయకుడు కఅబ్ బిన్ అష్రఫ్ ఈ విధముగా హత్య చేయబడ్డాడు అని పిర్యాధు చేశారు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పిర్యాధును ఆలకించి వారితో ఇలా అన్నారు: కఅబ్ ఎలాంటి నేరాలకు పాల్పడ్డాడో మీకు తెలియదా?, హత్య చేయబడ్డాడు సరే. కాని అతడు నేరాలకు పాల్పడ్డాడు. అందుకే అతడు శిక్షించబడ్డాడు. ఆ తరువాత హుజూర్ (స) కఅబ్ ఒప్పందాన్ని తిరస్కరించడాన్ని, యుద్ధానికి ప్రోత్సహించడం, అల్లరులను సృష్టించడం, దుర్భాషలాడడం, హత్యాయత్నానికి పాల్పడడం వంటి వాటిని గుర్తు చేశారు. ఫలితముగా వారు భయపడి మౌనంగానే ఉండిపోయారు. అతడు ఇలాంటి దుష్కార్యములకు పాల్పడుచున్నాడని అందరికి తెలుసు. ఆ తరువాత మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో " ఇకనైన మీరు రాబోవు రోజులలో శాంతి యుతముగా, సహకరిస్తూ జీవించుము. శత్రుత్వము, అల్లరులు, అలజడులకు బీజాలు వేయకుము" అని వారికి నచ్చజెప్పినారు. అలా యూదుల అంగీకారంతో మరల ఒక నూతన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగింది. అలా యూదులు ముసల్మానులతో శాంతియుతముగా, ఎలాంటి అలజడులకు, అల్లరులకు అవకాశం కల్పించకుండా జీవితం కొనసాగిస్తామని నూతన ఒప్పందం చేసుకున్నారు. ఈ నూతన ఒప్పందం వ్రాసుకున్న తరువాత, కఅబ్ బిన్ అష్రఫ్ హత్యోందాంతమును ప్రస్తావించి, యూదులు ముసల్మానులపై ఆరోపణలు చేసినట్లుగా చరిత్రలో ఎక్కడ కూడ వ్రాయబడలేదు. ఎందుకనగా కఅబ్ తాను చేసిన నేరాలకు శిక్షను అనుభవించాడనే విషయాన్ని వారి మనస్సులు కూడ అంగీకరించాయి. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు పుట 467–471).

అందుకే అతనికి ఈ శిక్షను విధించడం జరిగింది. మాకు తెలియదు, మేము ఆ పని చేయలేదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులకు సమాధానమివ్వకుండా , అతడు చేసిన తప్పులన్నింటిని లెక్కింపజేశారు. వాటిని బయట పెట్టారు. అది వారి తీర్మాణం. ఎందుకనగా వారు మదీనాకు ప్రధాన నాయకులు. పైగా మదీనాకు చెందిన ఇద్దరు ముసల్మానుల నాయకులు అనగా సఅద్ బిన్ ముఅజ్ రజి మరియు ఇతర నాయకుడి సలహాలు కూడ ఈ విషయంలో సేకరించబడ్డాయి.

యూదులకు చెందిన బనూ నజీర్ తెగవారు మోసపూరితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బండరాయి వేసి హతమార్చాలని కుట్ర పన్నారు. అల్లాహ్ తాలా దైవ వాణి ద్వారా ఆ కుట్రను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెల్పినాడు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొందరు అనుచరులతో కలిసి ఆ తెగ వైపుకు వెళ్ళుచున్నారు. దైవవాణి అందిన వెంటనే తిరిగి మదీనాకు చేరుకున్నారు. తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ తెగవారిని కట్టడి చేయమని ఆదేశించారు. హిజ్రి నాలుగవ సంవత్సరము రబీఉల్ అవ్వల్ మాసంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీయ రక్షణ నిమిత్తమై తప్పని పరిస్థితులలో బనూ నజీర్‌కు వ్యతిరేకముగా సైన్యాన్ని పంపవలసి వచ్చింది. ఫలితముగా చివరికి ఆ తెగవారు మదీనా నుండి బహిష్కరించబడ్డారు. బనూ నజీర్‌తో జరిగిన యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు యుద్ధ సంపద లభించినపుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ రజిను పిలిచి మీ తెగ వారందరిని ప్రోగు చేయమని ఆదేశించారు. అందుకు హజ్రత్ సాబిత్ రజి ఓ రసూలుల్లాహ్! ఖజ్రజ్ తెగవారినా? అని విన్నవించుకొనెను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌లందరిని వారు ఏ తెగకు చెందినవారైనను ప్రోగు చేయుము అని ఆదేశించారు. అప్పుడు వారు ఔస్ మరియు ఖజ్రజ్ తెగల వారందరిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రోగుచేయబడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఉద్దేశించి ప్రసంగించారు. హుజూర్ (స) అల్లాహ్ తాలాను స్తోత్రించారు. సంకీర్తనలు తెలిపారు. ఆపై ముహాజిర్లపై అన్సార్‌లు చేసిన ఉపకారాన్ని ప్రస్తావించారు. అనగా అన్సార్‌లు ముహాజిర్లకు తమ తమ గృహాలలో చోటు కల్పించడం, అన్సార్‌లు తమపై ముహాజిర్లకు ప్రాధాన్యతనివ్వడం వంటివాటిని ప్రస్తావించారు. అన్సార్‌లు ఏ విధముగా ముహాజిర్లకు ఉపకారం చేశారు అనే విషయాన్ని ప్రస్తావించారు. ఆపై మరల ఇలా ప్రసంగించారు: ఒకవేళ మీరు కోరుకున్నచో బనూ నజీర్ నుండి లభించిన యుద్ధ సంపదను ముహాజిర్లలో మరియు అన్సార్‌లలో పంచిపెట్టగలను. అలా జరిగినచో ముహాజిర్ల ఇప్పుడు ఉన్నట్లుగానే మీ గృహాలలోనే ఉంటారు, మీ వలే సంపదలో కూడ భాగస్వాములవుతారు. లభించినటు వంటి యుద్ధ సంపదను సమానంగా పంచుకోగలరు. అలా జరిగినచో ముహాజిర్లు మీ గృహాలలోనే ఉంటారు. మీరు వారికి ఉపకారం చేయండి, వారితో మర్యాదగా వ్యవహరించండి. అందుకు సగం ధనంను మీరు కూడ తీసుకోండి. కాని మరోక పద్ధతి కూడ గలదు. అదేమనగా, ఒకవేళ మీరు ఇష్టపడినచో నేను ఈ సంపదను ముహాజిర్లలోనే పంచిపెడుతాను. అన్సార్‌లకు పంచి పెట్టను. సంపదను ముహాజిర్లకు

పంచిపెట్టినందుకు వారు మీ గృహాల నుండి వెళ్ళిపోతారు. మీ గృహాలలో వారు ఉండరు. వారే స్వయముగా తమ నివాసాలను ఏర్పర్చుకుంటారు. ఎందుకనగా వారికి ధనం లభిస్తుంది అని వివరించారు. అప్పుడు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి మరియు హజ్రత్ సఅద్ బిన్ ముఅజ్ రజిలు ఇరువురు పరస్పరం చర్చించుకున్న తరువాత వారు ఇద్దరు వచ్చి ఇట్లు విన్న వించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు ఆ సంపదను ముహాజిర్లలోనే పంచిపెట్టండి. సంపదను పంచి పెట్టిన తరువాత కూడ వారు ఇప్పుడు ఉన్నట్లుగానే మా ఇంట్లోనే ఉంటారు. సంపదను తీసుకున్నంత మాత్రమున వారు మా గృహాల నుండి వెళ్ళిపోవలసిన అవసరం లేదు. ఇకపై కూడ వారితో మాకు ఉన్నటువంటి సోదర బాంధవ్యం కూడ అలాగే కొనసాగుతుంది. వారిని మా గృహాలలోనే ఉండనివ్వండి అని మరల విన్నవించుకున్నారు. అందుకు మిగిలిన అన్సార్లు కూడ ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మేము వీరి తీర్మాణానికి కట్టుబడి ఉన్నాము. ఇందుకు మేము విధేయులము. మీరు సంపదను ముహాజిర్లలో పంచిపెట్టినచో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు అని సంఘీభావమును తెల్పినారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్ ! అన్సార్లను కరుణించుము. అన్సార్ల కుమారులను కూడ కరుణించుము అని దుఆ చేశారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సంపదను ముహాజిర్లలో పంచిపెట్టినారు. అన్సార్లలో ఎవరికి కూడ పంచిపెట్టలేదు. కేవలం ఇద్దరు నిస్సహాయులైన అన్సార్లకే పంచిపెట్టడం జరిగింది. ఆ ఇద్దరిలో ఒకరు సహల్ బిన్ హనీఫ్ రజి, మరొకరు అబూ దజాన రజి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజికు యూదుడైన అబూ హఖీఖ్ ఖడ్గమును బహుకరించెను. ఆ ఖడ్గమును గూర్చి యూదులు గొప్పగా చెప్పుకునేవారు. మరొక ఖడ్గమును హజ్రత్ ముఅజ్ రజికు బహుకరించారు. (అట్లస్ సీరతున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 264-265) ( సబీలుల్ హుదా వ ర్రషీద్ సంపుటి 4, పుట 325, జికర్ ఖజ్‌రజ్ బనీ నజీర్ మిన్ అర్జిహిం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 1993).

ఇఫ్క్ సంఘటణ జరిగినప్పుడు అనగా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హాపై నింద మోపినప్పుడు, దాంబికుల తప్పుడు వ్యవహారము వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హాకు మరియు వారి కుటుంబ సభ్యులందరు చాలా బాధలను అనుభవించవలసి వచ్చింది. కొన్ని రోజుల తరువాత, అనగా బాధలను అనుభవిస్తున్న మధ్య కాలంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులను ముందు ఆ బాధను గూర్చి ప్రస్తావించగా ఆ సమయంలో కూడ హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి నిస్వార్ధమైన సేవలను అందించారు. ఈ ఘటనను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హ్ ఎంతో వివరముగా తెలియపరిచారు. హజ్రత్ మిస్తహ్ రజి ప్రస్తావనలో కూడ ఈ ఘటనను గూర్చి నేను వివరముగా ప్రస్తావించడం జరిగింది. అయినా కూడ ఇక్కడ హజ్రత్ సఅద్ బిన్ ముఅజ్ రజి పోషించిన పాత్రను గూర్చి మీ ముందు ప్రస్తావించెదను. నేను తెల్పినట్లుగా ఒక రోజు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటి నుండి బయటికి వచ్చి అనుచరులను ఏకం చేసి వారితో నాకు బాధను కల్గించిన వ్యక్తి నుండి నన్ను ఎవరు కాపాడుదరు?అని ప్రశ్నించిరి. అనగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ నుండి. హజ్రత్ సఅద్ బిన్ ముఅజ్ రజి ఔస్ తెగకు నాయకులు. కావున వారు లేచి నిలబడి, ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ ఆ వ్యక్తి మా తెగలో ఉన్నచో మేము అతనిని హతమార్చెదము. ఒకవేళ ఖజ్‌రజ్ తెగలో ఉన్నచో అయినా కూడ అతనిని మేము హతమార్చేదము అని విన్నవించుకొనెను.

(తఫ్సీరే కబీర్, సంపుటి 6,పుట 268-270).

ఖందఖ్ యుద్ధ సమయంలో అబూ సుఫ్యాన్ బనూ నజీర్ నాయకుడైన హుయీ ను బనూ ఖురైజ నాయకుడైన కఅబ్ బిన్ అస్వద్ వద్దకు రాయబారిగా పంపి, ముసల్మానులతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని కోరెను. అందుకు అతడు అంగీకరించక పోవడంతో అతనికి ఒక తోటను ఆశగా చూపి, ముసల్మానులు నాశనమవుతారు అనే నమ్మకాన్ని కల్గించి ముసల్మానులతో చేసిన ఒప్పందాన్ని రద్దు చేసుకొనునట్లు చేసెను. పైగా మక్కాకు చెందిన అవిశ్వాసులకు సహాకరమును అందించుటకు కూడ అణువుగా మార్చుకున్నారు.

ఈ ఘటనను గూర్చి తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు:

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బనూ ఖురైజా వారి భయంకరమైన ద్రోహం గురించి తెలియగానే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కదలికలను తెలుసుకోవడం కొరకు రెండు మూడు సార్లు రహస్యముగా జుబైర్ బిన్ అవ్వామ్ ను పంపినారు. ఆ తరువాత బహిరంగముగా ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన నాయకులు సఅద్ బిన్ ముఆజ్ మరియు సఅద్ బిన్ ఉబాదహ్ మరియు మరి కొందరు పేరు ప్రఖ్యాతలు గల అనుచరులను ఒక బృందముగా ఏర్పాటు చేసి బనూ ఖురైజా వద్దకు పంపించడం జరిగింది. ఆపై వారికి ఒకవేళ ఏదైన భయంకరమైన కుట్రకు వారు పాల్పడుచున్నచో మీరు అక్కడి నుండి తిరిగి వచ్చి ఆ విషయాన్ని అందరి ముందు ప్రస్తావించకండి. ఎందుకనగా దాని ద్వారా ప్రజలు మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉన్నది అని వారికి మార్గదర్శకం చేశారు. ఈ బృంద సభ్యులు బనూ ఖురైజా నివాస ప్రాంతాలకు చేరుకొని వారి నాయకుడైన కఅబ్ బిన్ అస్వద్‌ను కలువగా, ఆ దుష్టుడు ఎంతో పొగరుబోతు తనంతో వారిని కలిసాడు. ఇరువురు సఅద్‌ల నుండి అనగా సఅద్ బిన్ ముఆజ్ మరియు సఅద్ బిన్ ఉబాదహ్‌లు గతంలో జరిగిన ఒప్పందమును గూర్చి ప్రస్తావించగా, వారి తెగవారు ఉద్రేకానికి లోనై ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు మా మధ్యలో ఎలాంటి ఒప్పంద జరుగలేదు. మేము ఎలాంటి ఒప్పందమును కుదర్చుకోలేదు. కావున మీరు వెళ్ళిపోండి అని సమాధానమిచ్చారు. వారి ఈ పొగరుబోతు మాటలు విన్న తరువాత ఆ అనుచరుల బృందం అక్కడి నుండి బయలు దేరింది. సఅద్ బిన్ ముఆజ్ మరియు సఅద్ బిన్ ఉబాదహ్‌లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లను సన్నిధికి చేరుకొని సమయస్పూర్తితో అక్కడి పరిస్థితులను వివరించారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 584-585).

మొత్తానికి ఆ సమయంలో వారి ద్రోహం ముసల్మానులకు ఒక సంకటంగా మారెను. మక్కాకు చెందిన అవిశ్వాసులు మదీనాకు నలువైపు చుట్టుముట్టారు. మరోక ప్రక్క యుద్ధ వాతవరణం నెలకొంటున్నందున ఆ తెగవారికి వ్యతిరేకముగా ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి. కాని యుద్ధం ముగిసిన తరువాత ముసల్మానులు తిరిగి మదీనాకు చేరకున్న సమయంలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు దివ్యస్వప్నం ద్వారా బనూ ఖురైజా చేసిన మోసానికి, ద్రోహానికి ఎలాంటి శిక్షను విధించాలో చూపడం జరిగింది. వారిని శిక్షించాలనే ఆదేశం అందినది. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులు బనూ ఖురైజా వారి కోటల వైపు బయలు దేరండి, అసర్ నమాజ్ అక్కడే చేసుకుందాము అని బహిరంగముగానే ప్రకటన చేశారు. ఆపై హుజూర్ (స) హజ్రత్ అలీకి అనుచరులతో కూడిన ఒక సైనిక బృందాన్ని ఇచ్చి వెంటనే వారి వైపు పంపించారు. ఆ యుద్ధంను గూర్చిన వివరాలు చాలా పెద్దవిగా ఉన్నవి. చివరిలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ తీర్మాణం చేయు ప్రస్తావన గలదు. అందుకే ఇన్షా అల్లాహ్ రాబోవు జుమా ప్రసంగంలో ప్రస్తావించెదను. ఇప్పుడు సమయం లేదు.

## ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఉద్దేశము

======== ========

అల్లాహ్ తాలా అతని దూతలు దైవప్రవక్తను దీవిస్తున్నారు. (కావున) ఓ విశ్వాసులారా! మీరు కూడ అతను శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలి అని (దైవాన్ని) ప్రార్థించండి. (అల్ అహ్‌జాబ్: 57)

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వఅలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్.

అల్లాహ్ తాలా మార్గదర్శనమే లేకపోతే ఈ ప్రపంచములో మానవ జీవనము సన్మార్గములో సవ్యంగా సాగడం సాధ్యపడేది కాదు. మానవునికి సన్మార్గం చూపడం కోసం అల్లాహ్ తాలా తన గ్రంధమును అవతరింపజేసినప్పటికి ఆ గ్రంధములోని ఆదేశాలను నిర్దేశాలను విపులీకరించి వాటికనుగుణంగా తమ వ్యక్తిగత జీవితమును గడిపి, దైవానుగ్రహముతో తాము స్థాపించినటువంటి సమాజాన్ని సవ్యంగా నడిపించడం కోసం, ప్రవక్తలను, సందేశహరులను, మహాపురుషులను, యుగ పురుషులను అవతరింప జేయడం జరిగినది.

దైవాదేశములను క్రియారూపకంలో ఆచరించి చూపే శక్తి సామర్థ్యములు ఈ సృష్టిలో కేవలం మానవునికి మాత్రమే ఉన్నాయి. అందుచేతనే అల్లాహ్ తాలా మానవ అవసరాలకు వారి స్వభావం, ప్రవృత్తి ఉద్రేకాలు, ఉద్వేగాలు, మొ॥లగు అంశాలకు అనుకూల గుణములున్న మానవునినే ఆది నుండి ప్రవక్తగా నియమించి వారిని ఆదర్శ ప్రియులుగా, ఆచరణయోగ్యులుగా పేర్కొనడం జరుగుచున్నది.

మానవ చరిత్ర ఎంత పురాతనమైనదో ప్రవక్తల ఉనికి కూడ అంతే ప్రాచీనమైనది. మానవుడు ఈ భూమండలంపై కాళు మోపినప్పటి నుండి ప్రవక్తల పరంపర కొనసాగుతూనే వున్నది. ప్రతి జాతి, ప్రతి కులం, ప్రతి దేశంలో ప్రవక్తలు అవతరించి వారి వారి భాషలలో వారి వారి జాతులకు, వారి వారి కులములకు దైవవాణి ఆధారముగా సంబోధించడం జరిగినది. అందులకు ఉదాహరణగా హజ్రత్ ఆదం అలైహిస్సలాం మొదలు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) వరకు కొనసాగిన పరంపరయే నిదర్శనం.

ఇందుమూలముగనే సృష్టికి తల మానికమైన మానవ జాతి నుండి ప్రవక్తల పరంపరను కొనసాగించిన విషయమును అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ గ్రంధములో ఈ విధముగా వివరించడం జరిగినది.

అల్లాహ్ తాలా యావత్ ప్రపంచము నుండి హజ్రత్ ఆదంను, నూహ్‌ను, ఇబ్రాహీమ్ కుటుంబమును, ఇమ్రాన్ కుటుంబమును (దైవ దౌత్యం కోసం) ప్రత్యేకముగా ఎన్నుకున్నాడు, వారిలో కొందరు కొందరి సంతానం. దేవుడు సమస్తం వినేవాడు, సర్వం ఎరిగినవాడు. (ఆలె ఇమ్రాన్ : 33,34)

అట్టి వారిలో సర్వోన్నత, ప్రవక్తల నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రపంచ మానవులంత నాగరికత రీత్యా ఒకే సమాజముగా రూపొందుతున్న తరుణంలో అవతరించి ప్రపంచ నలుమూలలకు ఏకేశ్వరుని ఆరాధనతో పాటు ఇస్లాం యొక్క ఉత్తమమైన ఉన్నతమైన విద్యను వారి పరిశుద్ధమైన శక్తి సామర్థ్యములతో అతి తక్కువ కాలంలో వ్యాపింపజేసిన మహోన్నతుడు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా పదవిని మరియు బాధ్యతలను గూర్చి అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ గ్రంధములో ఈ విధముగా సూచించడం జరిగినది.

విశ్వాసులలోనే ఒకరికి సమున్నతస్థాయిని కల్పించి ప్రవక్తగా పంపి, అతనిచే సూక్తులను వారి కొరకు చదివించి, వారిని పవిత్రీకరించి వారికి పవిత్ర గ్రంధమును బోధించి, వారికి జ్ఞానమును అందించి అల్లాహ్ గొప్ప ఉపకారమునే చేసెను. ఇంతకు పూర్వము వారందరు నిశ్చముగా దిక్కుతోచని స్థితిలో నుండిరి.(ఆలె ఇమ్రాన్:165)

అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణను గూర్చిన ముఖ్యోద్దేశాలను ఖుర్‌ఆన్ మజీద్‌లో జుమా అధ్యాయముతో పాటు అనేక చోట్ల కూడ పేర్కొనడం జరిగినది. ఈ విధముగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను క్షుణ్ణముగా పరిశీలించినట్లయితే వారు కేవలం మనకు దైవవాణిని అందజేసే సందేశహరునిగానే కాక, దాని వ్యాఖ్యానకర్తగా, గురువుగా, బోధకుడిగా మరియు దైవాదేశములను ఆదేశించే అధికారిగా దైవ శాసనములకు అనుగుణముగా తీర్పు చెప్పే న్యాయాధిపతిగా, మానవ జీవితంలో మానసిక ఆధ్యాత్మిక పరంగా మంచి శిక్షణను ఇచ్చే పవిత్ర శిక్షకుడిగా దర్శనమిస్తూ వారి జీవితమునే మనకు "ఆదర్శప్రాయముగా" అందజేయడం జరిగినది.

ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ మజీద్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగినది.

అల్లాహ్‌తో, పరలోక దినముతో కలియు నమ్మకమున్న వారి కొరకు, అల్లాహ్‌ను చాలా స్తుతించు వారి కొరకు, అల్లాహ్ ప్రవక్త వద్ద ఒక ఉత్తమ నిదర్శనము గలదు. (వారు దానిని అనుసరించవలెను) (అల్ అహ్‌జాబ్ : 22)

అల్లాహ్ తాలా తమ దైవదౌత్యం కొరకే ప్రవక్తలను సృజనాత్మకముగా తయారు చేయడం జరుగుతుంది. కావున వారికి అత్యంత పరిశుద్ధమైన స్వభావమును అనుగ్రహించడం జరుగుతుంది. వారు సాధారణ మానవుని వలె కన్పించినప్పటికి వారు పరిణతి చెందిన మాహోన్నతులు, సత్యాసత్యములో విచక్షణ చేయగల ప్రకృతి సిద్ధమైన లక్షణంతో పాటు శారీరకముగా, మానసికముగా, ఆధ్యాత్మికముగా పరిపూర్ణులు, అందువలనే అల్లాహ్ తాలా వారి ఈ ప్రవృత్తిని వృద్ధి పరుస్తు జ్ఞాన, మార్గదర్శన, నిర్ణయ మొ॥ శక్తులను స్పష్టం చేసే కాంతిని విశేష గుణముగా ప్రసాదించడం జరుగుతుంది.

అందులకే వారు ఈ కాంతి ద్వారా యదార్థాన్ని వీక్షించి నిజాన్ని గ్రహించి, జీవనపు అవకతవకల గజిబిజిలో మానవులకు సన్మార్గం చూపుతు దైవదౌత్య కార్యభారాన్ని సవ్యంగా నిర్వహించగలుగుతు దైవ గ్రంధ ఉద్దేశాన్ని ప్రజలకు సక్రమముగా తెలియజేస్తూ దైవానుసారం జనుల స్వరూప స్వభావాల్ని చక్కదిద్దుతూ సత్యసమాజాన్ని నెలకొల్పుతు ఎన్నో మహత్తర కార్యాలను చేసి చూపుతారు.

ఈ భూమండలం పైన కొనసాగిన ప్రవక్తల పరంపరలో ఇప్పటి వరకు అత్యంత కాంతిని దైవం నుండి పొందిన ప్రవక్త కేవలం మహనీయుడైన ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. అందు చేతనే అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ మజీద్‌లో వీరిని గూర్చి "నూరున్ అలా నూర్" అనే బిరుదుతో స్మరించడం జరిగినది. అంతేకాకుండా ఈ కాంతితో అసంఖ్యాక కాంతిలీనే దివిటలను కూడ తయారు చేసే శక్తి సామర్థ్యములు మన ప్రవక్త గారికి ఉన్న విషయం. అందులకే వారి సమాజం నుండి ఎవరైన కూడ వారిని సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించినట్లయితే అందుకు ప్రతిఫలముగా ఆ దివ్యమైన కాంతి నుండి కొంత మేరకు ప్రసాదముగా లభించును కూడ. ఇట్టి ఘనత నేటి వరకు కేవలం ఇస్లాంను స్థాపించిన మహాఘనుడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికే దక్కడం విశేషం.

ఇందుమూలముగా అల్లాహ్ తాలా దివ్యఖుర్‌ఆన్ గ్రంధములో ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెలియజేసెను.

అల్లాహ్‌కు, అతని ప్రవక్తకు ఎవరు విధేయులో వారు అల్లాహ్ అనుగ్రహమును పొందిన వారిలో ఒకరగుదురు. అట్టి అనుగ్రహమును పొందినవారు ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసికొన్నవారు, ధర్మమూర్తులు. వీరే పరమ స్నేహితులు. ఇది అల్లాహ్ అనుగ్రహము. అల్లాహ్ సర్వజ్ఞుడు. (అన్నిసా : 70,71)

ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞలను పాటించుచు ఇస్లాం శాంతి సందేశాన్ని ప్రపంచ నలు మూలలకు అందించే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! (ఆమీన్)

✪✪✪

ఒక సంవత్సర కాలము నుండి మూడు తలాక్‌ల అంశంపై దేశంలో అలజడి చెలరేగుచున్నదనే విషయం పాఠకులకు స్పష్టముగా తెలుసు. రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి, టీ.విలో వాదనలు, ప్రతి వాదనల యుద్ధం చెలరేగుచున్నది. ఇలాంటి పరిస్థితులలో ధార్మిక పరిజ్ఞానం లేని సామాన్య ప్రజల హృదయాలలో చివరికి ఈ మూడు తలాక్‌ల విషయములో సరైన ధార్మిక దృక్పథం ఏమిటి?, పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసుల కోణంలో మూడు తలాక్‌ల వాస్తవమేమిటి? అనే ప్రశ్నలు తలెత్తుచున్నవి.

ఈ విషయంలో జమాఅత్ అహ్మదియ్య అభిమతంను అనగా పవిత్ర ఖుర్ఆన్ మరిము హదీస్‌ల దృష్ట్యా సరైన ఇస్లాం అభిమతం ఏమిటి? అనే విషయంను తెల్పుటకు ముందు ఈ అంశంపై దేశంలో నెలకొన్న పరిస్థితులను గూర్చి సంక్షిప్తముగా చర్చించుకోవడం చాలా ప్రయోజనకరమని భావిస్తున్నాము.

ముందుగా తెలుసుకోవలసిన విషయమేమనగా, ట్రిబుల్ తలాక్ విషయంలో సుప్రీంకోర్టులో ఎన్నో వ్యాజ్యములు కొనసాగుచున్నవి. జైపూర్‌కు చెందిన ఆఫ్రీన్ రహ్మాన్, కాషి పూర్, జిల్లా ఊదం నగర్, ఉత్తరఖండ్‌కు చెందిన సాయిరా బాను, రాంపూర్ యూ.పికి చెందిన గుల్షన్ పర్వీన్, బిహార్ కు చెందిన ఇష్రత్ జహాఁ, సహరన్ పూర్ యూపి కి చెందిన అతియ సాబ్రి మొ॥ వారు ట్రిబుల్ తలాక్‌ను ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేయడం జరిగినది. ఈ పిటీషన్‌ల పరంపర కాషి పూర్, ఉత్తరఖండ్‌కు చెందిన సాయిరా బానుకు ఆమే భర్త గత సంవత్సరము ట్రిబుల్ తలాక్ ఇవ్వడంతో ట్రిబుల్ తలాక్ మరియు నిఖా-ఏ- హలాల ను ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేయడంతో ప్రారంభమైనది.

జూన్ 2016 ఆర్. ఎస్. ఎస్ యొక్క ఉపశాఖ “ రాష్ట్ర వాది ముస్లిం మహిళ సంఘ్” కూడ సుప్రీంకోర్టులో ఒక అభ్యర్ధనను దాఖలు చేసినది. ముస్లిం పర్సనల్ లాను చట్టపరధిలోకి తీసుకరావాలని ఆ అభ్యర్ధనలో పేర్కొనడం జరిగినది. బహుభార్యత్వంను, ట్రిబుల్ తలాక్ ఆచారాలను పూర్తిగా బహిష్కరించాలని కూడ ఆ అభ్యర్ధనలో కోరడం జరిగినది.

సుప్రీంకోర్టు కూడ ట్రిబుల్ తలాక్‌ను మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా అన్ని కోణాలలో పరిశీలించి తగిన తీర్పును వెలువడించెదమని తెల్పినది. అంతేగాకా ఈ సమస్యను ఎంతో సున్నితమైన సమస్యగా భావిస్తూ, ఆ సమస్యను 5గురు సభ్యులు గల న్యాయమూర్తుల ఒక కమిటికి అప్పగించినది. ఆ 5గురు న్యాయమూర్తులు 5 రకాల ధర్మాలకు చెందినవారు. వారి నామములు ఇలా గలవు. 1) చీఫ్ జస్టిస్ జగదీష్ సింగ్ కెహర్ (సిక్కు) . 2) కోరియన్ జోసఫ్ ( క్రైస్తవ ధర్మము), 3) ఆర్.ఎఫ్. నరేమన్ (పార్శి ధర్మము), 4) యు.యు లలిత్ (హిందు ధర్మము), 5) అబ్దున్నజీర్ (ముస్లిం).

పాఠకులు తెలుసుకోవలసిన మరో విషయము ఏమిటనగా నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడ ట్రిబుల్ తలాక్‌ను వ్యతిరేకిస్తున్నది. కేంద్రీయ న్యాయ శాఖ మంత్రి శ్రీ రవి శంకర్ ప్రసాద్ గారు ప్రభుత్వం ట్రిబుల్ తలాక్‌పై ఎదైనా గట్టి నిర్ణయమును తీసుకోగలదని తెల్పుచూ, ప్రభుత్వం ధర్మమును గౌరవిస్తుంది. కాని ఆరాధనలు, దురాచారాలు రెండు ఒకదానితో మరోకటి కలసి కొనసాగలేవని కూడ తమ అభిప్రాయమును చెప్పకనే చెప్పుకొచ్చిరి. కొన్ని రోజుల క్రితం యూ.పి లో జరిగిన ఎన్నికలలో బీ.జే.పి పార్టీ ట్రిబుల్ తలాక్ సమస్యను తమ మోనిఫేస్ట్‌లో కూడ చేర్చినది. పైగా ఎన్నికల ప్రచార సభలలో ట్రిబుల్ తలాక్ విషయంలో తమ తమ అభిప్రాయాలను వెల్లడించాలని కాంగ్రేస్ మరియు సమాజ్ వాది పార్టీలకు చాలెంజ్ కూడ ఇవ్వడం జరిగినది.

ట్రిబుల్ తలాక్ ఆచారమును వ్యతిరేకిస్తున్న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో నాలుగు ప్రశ్నలను లేవనెత్తినది.

1) ధార్మిక స్వేచ్ఛ పేరుతో కొనసాగుచున్న ట్రిబుల్ తలాక్, హలాల, బహుభార్యత్వపు ఆచారములకు చట్టము ప్రకారము అనుమతిని ఇవ్వవచ్చునా? లేదా?.

2) సమానత్వం, గౌరవంగా జీవనం కొనసాగించడం, ధార్మిక స్వేచ్ఛ హక్కులలో దేనికి ప్రథమ స్థానమును కేటాయించవలెను.

3) పర్సనల్ లా ను ఆర్టికల్ 13 ప్రకారము చట్టముగా స్వీకరించవచ్చునా? లేదా?.

4) నిఖా, ట్రిబుల్ తలాక్, హలాల, బహుభార్యత్వం వీటిని ఆమోదిస్తూ భారతదేశం చేసిన సంతకం అంతర్జాతీయ్య న్యాయ వ్యవస్థ ప్రకారం సరైనదేనా?.

దీనికి బదులుగా ట్రిబుల్ తలాక్, హలాల, బహు భార్యత్వంపై భారత దేశ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఆధారాలతో కోర్టుకు సమర్పించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని కోరడమైనది. అందుకు ప్రభుత్వం ట్రిబుల్ తలాక్ ఆచారానికి వ్యతిరేకముగా, ట్రిబుల్ తలాక్ ఆచారము ముస్లిం మహిళల మనోధైర్యం ను దెబ్బ తీసీనట్లుగా ఉన్నందున దానిని రద్దు చేయాలని తన నిర్ణయమును సమర్పించినది. అంతేగాకా ట్రిబుల్ తలాక్ వలన ముస్లిం మహిళల గౌరవం, సమాజిక స్థాయికి భంగం కల్గుతుందని, ఫలితముగా ముస్లిం మహిళలకు లభించిన ప్రాథమిక హక్కులు హరించుకపోతాయని విన్నవించినది. ట్రిబుల్ తలాక్‌ను కేవలం ఒక సమాజిక దురాచారముగా చూపిస్తూ దాని వలన ముస్లిం మహిళలు ఇతర వర్గాలకు చెందిన స్త్రీ, పురుషుల ముందు తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, వాస్తవానికి దేశం మొత్తములో ముస్లిం మహిళలు 8 శాతం ఉన్నప్పటికి ట్రిబుల్ తలాక్ వలన ఏర్పడిన భయందోళనతో దేశం మొత్తము అభద్రత భావమునకు గురి అవుచున్నదని ఒక నివేధకను కూడ సమర్పించినది.

ఆ తరువాత అక్టోబర్ 7, 2016వ తేదిన లా కమీషన్ ఆఫ్ ఇండియా యొక్క అధ్యక్షులు డాక్టర్ జస్టిస్ బి. ఎస్ చౌహాన్ పూర్వపు సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా న్యాయమూర్తి గారు 16 ప్రశ్నలతో కూడిన ఒక ప్రశ్న పత్రంను విడుదల చేసిరి. అందులో ట్రిబుల్ తలాక్, బహుభార్యత్వం, పోషణ, పెంపకం, ఆస్థి పంపకాల విషయంలో లెవనెత్తిన ప్రశ్నలకు ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించాలని నిశ్చయించుకొని పనిని ప్రారంభించినది. ఇందుకోసం వారు 45 దినములను కేటాయించిరి.

ప్రశ్నల కన్న ముందు ఆర్టికల్ 44ను ఆధారం చేసుకొని దేశం మొత్తంలో ఒకే విధమైన న్యాయ వ్యవస్థను అమలు చేయాలని లా కమీషన్ సలహా ఇచ్చినది. న్యాయ వ్యవస్థ ఇచ్చిన సలహా మేరకు ప్రభుత్వం లా


**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మవూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు “నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను” అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసక్తి గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

కమీషన్‌ను ఈ విషయంలో తగిన చర్యలు ప్రారంభించమని ఆదేశించినది. అందుకు ఈ ప్రశ్న పత్రం ద్వారా ప్రభుత్వం దేశమంతట ఒకే న్యాయ వ్యవస్థను అమలు చేయుటకు ఒక ప్రయోజనకరమైన చర్చ జరుపుటకు సిద్ధముగా ఉన్నదని లా కమీషన్ మరోవైపు ప్రకటణ చేసినది.

ఇక ప్రశ్న పత్రం గూర్చి తెల్పదలచినచో ప్రతి ప్రశ్నకు వారే స్వయముగా రెండు నుండి మూడు సమాధాలను ఇస్తూ వాటిలో ఒక సమాధానంను ఎంచుకొమ్మని సూచించిరి. పైగా అధిక ప్రశ్నలకు వారు అవును, కాదు లలో సమాధానం ఇవ్వమని కూడ సూచించిరి. కొన్ని ప్రశ్నలకు వివరణలతో కూడిన సమాధానం కోసం రెండు మూడు వరసలను వదిలిరి. ఉదా॥ 4వ ప్రశ్నను ఈ విధముగా ప్రశ్నించిరి.

4. will uniform civil code or condification of personal law and customary practices ensure gender equality?. a. Yes b. No

అనగా ఒకే న్యాయ వ్యవస్థను లేదా పర్సనల్ లా ను కొనసాగించినచో ధార్మిక ఆచార వ్యవహారలలో, స్త్రీ , పురుషుల మధ్య సమానత్వం కొనసాగునా?.

5. Should the uniform civil code be optional?. a. Yes b. No

అనగా దేశమంతట ఒకే న్యాయ వ్యవస్థ ఉండాలా? వద్దా?.

అంతేగాకా ప్రభుత్వం వైవాహిక జీవనంలోని 7 వ్యవహారాలలో ఒకే న్యాయ వ్యవస్థను అమలు చేయ బోవుచున్నది. 1) వివాహం, 2) విడాకులు, 3) దత్తత తీసుకోవడం, 4) పిల్లల ఆలనా, పాలనా. 5) పోషణ, పెంపకం 6) వారసత్వ సంపధ, 7) ఆస్థి పంపకం.

లా కమీషన్ ఆఫ్ ఇండియా ఈ ప్రశ్న పత్రము విడుదల చేయడంతో దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొనడం ప్రారంభించినది. రకరకాల వాధనలు తెర మీదికి రావడం జరిగినవి. ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆ ప్రశ్న పత్రమును ఖండించినట్లు ప్రకటిస్తూ, ఆ ప్రశ్న పత్రములో ఉన్న ప్రశ్నలన్ని పక్షపాతముతో తయారు చేసినదని, వీటి ద్వారా ప్రభుత్వం మనపై సీవిల్ కోడ్‌ను బలవంతముగా మోపుటకు ప్రయత్నిస్తున్నది కావున ఆ ప్రశ్నలకు ఎవ్వరు సమాధానం ఇవ్వకూడదని హెచ్చరించినది.

మీరందరు తెలుసుకోవలసిన మరో ముఖ్యమైన విషయమేమనగా, త్రిబుల్ తలాక్‌కు వ్యతిరేకముగా సుప్రీంకోర్టులో అభ్యర్ధనను సమర్పించిన వారిలో ముస్లిం పర్సనల్ లా బోర్డ్ కూడ ఉన్నది. కాని సుప్రీం కోర్టు అడిగిన ప్రశ్నలకు ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఈ విధముగా చాలా దీటుగా సమాధానం ఇచ్చినది. ధర్మ శాస్త్ర రూపకల్పన పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీస్‌ల ఆధారముగా చేయబడినందున అందులో ఎలాంటి మార్పులు చేర్పులకు అవకాశం ఉండదు. వాటిని చట్టముగా భావించాలా? వద్దా? అనే విషయము నిర్ణయించే హక్కు సుప్రీంకోర్టుకు లేదు. మరల బోర్డ్ తన వాధనలను వినిపిస్తూ సమాజ సంస్కరణ, జాతి సంస్కరణ పేరుతో ముస్లిం పర్సనల్ లా లో మార్పులు చేర్పులు చేయాలని చూడడం భావ్యం కాదని ఖచ్చితముగా తెల్పుచూ, ఈ వ్యాజ్యమును ఇంతటితోనే కొట్టి వేయాలని విన్న వించుకున్నది. అంతేగాకా పవిత్ర ఖర్‌ఆన్ మరియు హదీస్‌ల ప్రకారం త్రిబుల్ తలాక్ సరైనదేనని, కాని నేడు ఆచరణలో ఉన్న హలాల మాత్రం సరైనది కాదని, త్రిబుల్ తలాక్ విషయంలో ఇతర దేశాలు అనుచరిస్తున్న విధానాన్ని ప్రమాణికముగా తీసుకోరాదని కూడ తేల్చి చెప్పినది.

ఈ సందర్భమున మీకు ఈ విషయమును గూర్చి చెప్పడం కూడ తప్పుకాక పోవచ్చును. అదేమనగా, మూడు తలాక్‌ల ఆచారాన్ని సమర్థిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ సుప్రీంకోర్టులో ప్రవేశపెట్టిన అభిప్రాయాలు మరియు ప్రమాన పత్రం పట్ల ఆలిండియా ముస్లిం విమేన్ పర్సనల్ లా బోర్డ్ విచారణ వ్యక్త పరుస్తూ వాటిని వ్యతికేరించినది. అంతేగాకా ఇది పురుషుల ఆదిపత్యంతో కూడిన ముస్లిం పర్సనల్‌లా బోర్డ్ యొక్క తిరోగమణ అడుగు అని కూడ తెల్పినది.

ముస్లిం పర్సనల్ లాను కాపాడుకొనుటకు ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఎన్నో సమావేశాలను నిర్వహించింది. అంతేగాకా బోర్డ్ అధికారులు భారతదేశంలోని ముఖ్యమైన, పెద్దవైన పట్టణాలలో ముస్లిం పర్సనల్ లా ఆవశ్యకతపై 20ల సంఖ్యలో సమావేశాలను నిర్వహించింది. అందులో పెద్ద పెద్ద ఉలమాలు ఈ అంశంపై ఉపన్యసించిరి. ప్రజలలో వికాసం నింపడం కోసం వికాస సభలను ఏర్పాటు చేస్తూ, ధార్మిక పరిజ్ఞానాన్ని అధికముగా నేర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చినది. అంతేగాకా ముస్లిం పురుషులు వారి భార్యలకు ఒకే సమయంలో మూడ్ తలాక్‌లు ఇవ్వకూడదని, ఇతరులకు మనపై వ్రేలు ఎత్తి చూపే అవకాశంను కల్పించకూడదని కూడ వేడుకొన్నది. అదే విధముగా ఎవరైనా ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చినచో వారిని సమాజం నుండి వెలివెయ్యాలని కూడ బోర్డ్ ప్రకటించింది. ప్రజలలో అవగాహన కల్పించడం కోసం మహిళలు కూడ అనేక చోట్ల వికాస సభలను ఏర్పాటు చేయడం జరిగినది.

ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ తరపు నుండి పర్సనల్ లా కొనసాగించాలనే లక్ష్యముతో 5 కోట్ల మంది ముస్లింలతో సంతకాలు తీసుకోవడం జరిగినది. ఈ సంతకాలలో పాల్గొన్న 5 కోట్ల మంది ముస్లింలలో 2 కోట్ల 75 లక్షల మంది మహిళలు కాగా, 2 కోట్ల 25 లక్షల మంది పురుషులు గలరు. ముస్లింలలో మరియు ముస్లిం పర్సనల్ లాలో ఎలాంటి మార్పులకు అస్కారం ఉండదని ఈ ఉధ్యమం ద్వారా ప్రభుత్వానికి తెలియజేయుటకు బోర్డ్ ప్రయత్నించినది.

తధ్వారా మూడ్ తలాక్‌లు మరియు ఇతర సమస్యలను చర్చిస్తూ ముస్లింలపై ఏ విదముగానైతే దాడి చేయుచున్నారో అందుకు భిన్నముగా రెట్టింపు స్థాయిలో ఆ సమస్యలను పరిష్కరించి వారి దాడులను తిప్పికొట్టుటకు భారతదేశపు ఉలమాల సంఘపు జనరల్ సెక్రటరి మౌలానా మహమూద్ మదని గారి అధ్యక్షతన అంతర్జాతీయ్య లా ఇన్‌స్టూట్యూట్‌ను కూడ ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన సమావేశాలకు వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది ముఫ్తీలు, న్యాయవాదులు హజరైనారు. ఈ సమావేశంలో పూర్వపు చీఫ్ జస్టిస్ ఎం.ఏ అహ్మది గారు మూడు తలాక్‌ల విషయంలో ఈ విధముగా సూచించిరి, " ఈ విషయంలో అందరు ఏకమై చర్చించవలెను. మరియు ఒక అభిప్రాయమునకు వచ్చిన తరువాత అందుకు తగిన పరిష్కారమును కూడ వెలికి తీయవలెను".

చీఫ్ జస్టిస్ ఎం.ఏ అహ్మది గారి సూచన ఆలోచించదగినదే.

మే11, 2017న సుప్రీంకోర్టులో మరొక సారి వాదనలు వినిపించడం జరిగినది. 5గురు సభ్యులు గల ధర్మ పీఠం కేవలం మూడు తలాక్‌ల విషయంలోనే వాదనలు వినడం జరుగుతుంది, బహు భార్యత్వంపై వాదనలు వినడం జరుగదని ఒకవేళ అవసరం వచ్చినచో హలాలపై కూడ వాదనలు వింటామని ముందుగానే తేల్చి చెప్పినది. ఆ తరువాత వాదనలు ప్రారంభించగా, ఒకవేళ ఈ మూడు తలాక్‌ల అంశం ధార్మిక అంశంతో ముడిపడి యున్నట్లు మాకు అనిపించినచో ఈ అంశంలో మేము తల దూర్చబోమని కూడ ధర్మ పీఠం స్పష్టం చేసింది. మే 11 నాటి వాదనలలో మూడు తలాక్‌ల విషయమై చీఫ్ జస్టిస్ గారు కొన్ని ప్రశ్నలను ఇలా సందించిరి. మూడు తలాక్‌ల అంశం ఇస్లాం ధర్మముతో ముడిబడి ఉన్నదా?. కోర్టులు అందులో ప్రమేయం కల్పించుకోవచ్చునా?. మూడు తలాక్‌లను పవిత్రమైన అంశంగా భావిస్తారా?. దీని ద్వారా ప్రాథమిక హక్కులకు ఎక్కడైన భంగం కల్గుతుందా?. రెండవ రోజు అనగా మే 12 నాటి వాదనలలో జే.ఎస్ కెహార్ గారి అధ్యక్షతన ఏర్పాటు అయిన 5గురు సభ్యులు గల ధర్మ పీఠం మూడు తలాక్‌ల అంశంను చర్చిస్తూ, మూడు తలాక్‌ల ఆచారం ద్వారా వివాహ బంధమును చాలా హేయమైన రీతిలో తెంచడం జరుగుతుందని తెలుపడం జరిగినది. తదుపరి వాధనలలో ప్రభుత్వం తరుపున నియమితులైన అటార్నీ జనరల్ ముకల్ రహోతాగీ గారు ఆధారాలను చూపుతూ ఒకవేళ సౌది అరబ్, ఈరాన్, ఇరాక్ మొ॥ పలు 25 దేశాలలో మూడు తలాక్‌ల ఆచారం రద్దు చేయబడినప్పుడు భారతదేశంలో ఎందుకు రద్దు చేయకూడదని ప్రశ్నించెను.

ఈ విధముగా 5గురు సభ్యులతో కూడిన ధర్మపీఠం మూడు తలాక్‌ల అంశంపై పూర్తిగా వాదనలు విన్నాక తమ తీర్మానమును వినిపించుటకు పొందుపర్చినది. పర్సనల్ లా బోర్డ్ యొక్క జనరల్ సెక్రటరి మౌలానా వలి రహ్మని గారు కోర్టు ఇచ్చే తీర్పుకు కట్టుబడి ఉంటామని ధర్మ పీఠానికి

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 06 AUG 2020 Issue No. 32.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

తెలియజేయడం జరిగినది.

బహుశ దేశంలో సంవత్సరము పాటు కొనసాగిన ఈ వాడి, వేడి వాతవరణంను ఎంతో సంక్షిప్తముగా తెలియజేసిన తరువాత ఇప్పుడు మన ముఖ్యమైన అంశం అనగా, ఒకే వేదికపై మూడు తలాక్‌ల యొక్క ధార్మిక వాస్తవికత ఏమిటి?, ఒకవేళ ఎవరైనా ఒకే వేదికపై తన భార్యకు మూడు తలాక్‌లు ఇచ్చినచో అది ఏ విధముగా అమలు చేయబడుతుంది?, ఇస్లాం ధర్మమును అనుసరించి ఏ విధముగా తలాక్ ఇవ్వవలెను. అనే విషయాలను గూర్చి ఇప్పుడు మనము తెలుసుకుందాము.

మన ప్రియతమ నాయకుడు సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. వారిపై పవిత్ర ఖుర్‌ఆన్ వంటి ఒక గొప్ప ధార్మిక గ్రంథము అవతరించబడినది. అంతేగాకా వారు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను అందరికన్న స్పష్టముగా అర్థం చేసుకున్న వారు. కావున మనము వారి బోధనల ప్రకారం ఒకే వేదికపై మూడు తలాక్‌లు ఇచ్చు ఆచారమును చూసినచో, అట్టి ఆచారమునకు ఇస్లాంలో ఎలాంటి స్థానం లేదని అర్థమవుతుంది. అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ఇలాంటి అనైతిక ఆచారాలను దురాచారాలుగా పరిగణిస్తుంది. అంతేగాకా వాటిపై విచారము వ్యక్తం చేస్తుంది.

నేడు ముసల్మానులు కేవలం తలాక్ విషయంలోనే గాకుండా ధర్మ శాస్త్రానికి ఎలాంటి సంబంధము లేని వివిధ అన్యారాధనలకు, దురాచారాలకు అలవాటు పడి తమను తాము మార్గభ్రష్టత్వం, దుర్మార్గములో పడేసుకుంటున్నారు. ఇలాంటి కాలంలో అంధాకారముల నుండి ప్రత్యేకించి ముసల్మానులను, సాదారణముగా ప్రపంచీకులను బయటకు తెచ్చుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించ వలసిన నాయకుడు, వాగ్దాత ఇమాం, వాగ్దాత మసీహ్ మరియు కల్కి అవతార పురుషుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ గారి రూపంలో అవతరించిరి. వారు దైవాదేవాను సారం 1889 సం॥లో అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను స్థాపించిరి. తద్వారా ఇస్లాం బోధనలకు ప్రతీకగా నిలుచునట్టి ఒక పావనమైన, పరిశుద్ధమైన సమాజంను వారు ఏర్పాటు చేసిరి. అందుకే నేడు స్వచ్ఛమైన ఇస్లాం రూపు రేఖలను చూడ దలచుకున్నచో అది కేవలం అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ద్వారనే చూడవచ్చును. నేడు ప్రపంచ శాంతి, సౌభ్రాంతుత్వం కేవలం ఈ సంస్కర్త, నాయకుడు మరియు వారి జమాఅత్‌తో ముడిపడి ఉండడం ద్వారనే సాధ్యమవును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

నేడు ఈ తోటలోనే సు:ఖ, శాంతులు గలవు ఓ ప్రజలారా!
సమయం కొద్దిగా ఉన్నది, త్వరగా రమ్ము, ఓ మూర్ఖపు ప్రజలారా!!

ఒకే వేదికపై మూడు సార్లు తలాక్ చెప్పి వివాహ బంధమును తెంచుకోవాడానికి ఇస్లాం ఏ విధముగా కూడ అనుమతించడం లేదు. హదీసు పండితులు ఒకే వేదికపై చెప్పిన మూడు తలాక్‌లను మూడుగా కాకుండా కేవలం ఒక్కటిగానే పరిగణిస్తారు. కాని హన్ఫీలు వాటిని మూడు తలాక్‌లుగా భావించి, శాశ్వతముగా భార్య భర్తల బంధం తెగిపోయినట్లుగా ఫత్వా (ఆదేశాలు) జారి చేస్తారు. వాస్తవానికి హన్ఫీల అభిమతంను వారి ఫిఖ్అ (ధర్మ శాస్త్రము) ప్రకారముగా చూసినచో ఒకే వేదికపై మూడు సార్లు తలాక్ చెప్పినచో ఆ తలాక్‌ను అశాస్త్రీయమైన తలాక్‌గా భావిస్తారు, అంతేగాకా అలా తలాక్ ఇచ్చిన వారిని పాపత్ములుగా కూడ భావిస్తారు. ఇలా వారు ఒకవైపు ఒకే వేదికపై చెప్పిన మూడు తలాక్‌ల ఆచారమును ఆశాస్త్రీయమైనదిగా భావిస్తునే మరోవైపు ఆచరణలో మాత్రం భార్య భర్తల బంధానికి శాశ్వతముగా తెగిపోయినదని జారి చేస్తారు.

హన్ఫీల ప్రముఖ ఫిఖ్అ గ్రంథము "ఖుదూరి" లో తలాక్‌ను గూర్చి ఈ విధముగా గలదు. ఈ గ్రంథమును వారు వారి అన్ని ధార్మిక కళాశాల (మదర్సాల) లో బోధిస్తుంటారు.

అనగా: తలాక్‌ను మూడు రకాలుగా చెప్పుకోవచ్చు, ఒకటి ఉత్తమమైన తలాక్ (తలాక్-ఏ-అహసన్), రెండవది సాంప్రదాయకమైన తలాక్ (తలాక్-ఏ-సున్నత్), మూడవది ఆశాస్త్రీయమైన తలాక్ ( తలాక్-ఏ-బిద్అత్). ఉత్తమమైన తలాక్ అనగా భర్త తన భార్యకు పరిశుభ్రముగా ఉన్న రోజులలో కేవలం ఒక్క సారి మాత్రమే తలాక్ చెప్పాలి. దాని గడువు (ఒక నెల) ముగియనంత వరకు రెండవ తలాక్ చెప్పరాదు. పరిశుభ్రమైన రోజులు అనగా భర్త తన భార్యతో వైవాహిక సంబంధమును కొనసాగించని రోజులని అర్థం. సాంప్రదాయకమైన తలాక్ అనగా మూడు పరిశుభ్రమైన గడువులలో మూడు సార్లు తలాక్ చెప్పటం. అశాస్త్రీయమైన తలాక్ అనగా ఒకేసారి (ఒకే గడువులో) మూడు సార్లు తలాక్ చెప్పడం. ఈ విధానంలో చెప్పిన తలాక్‌ను తలాక్-ఏ-బత్తగా ఆమోదించబడినప్పటికి, ఈ విధముగా తలాక్ చెప్పిన భర్తను పాపాత్ముడిగా భావించబడును.

ఈ సిద్ధాంతము ద్వారా మనకు తెలియునదేమనగా, ఒకే వేదికపై మూడు సార్లు ఇచ్చిన తలాక్, ఇటు ఉత్తమమైన తలాక్ అనుపించుకోదు, అటు సాంప్రదాయబద్ధమైన తలాక్ అనిపించుకోదు. అది కేవలం అశాస్త్రీయమైన తలాక్ అనే అనిపించుకొనును. ఇలాంటి ఆశాస్త్రీయమైన ఆచరణలకు, చర్యలకు ధర్మ శాస్త్రముతో ఎలాంటి సంబంధము ఉండదు. పైగా ఇలాంటి అశాస్త్రీయమైన కర్మలు మానవున్ని భ్రష్టతవైపు తీసుకవెళు ్లను. ఈ విషయమును గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి:

హజ్రత్ జాబిర్ (ర) ఈ విధముగా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి: ఉత్తమమైన వాక్కు దేవుని వాక్కు (దేవుని గ్రంథము), ఉత్తమమైన నడవడిక ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నడవడిక, అతి హేయమైన చర్య ధార్మిక ఆచారములలో దూరాచారాలకు (నూతన విధానాలకు) చోటు కల్పించడం. ప్రతి దురాచారము దుర్మార్గం వైపు తీసుకెళ్ళును.

## ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము……… ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz